ఏలూరు ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 33.0
కనిష్ఠం : 24.0


పెంచికలమర్రు నుంచి కొల్లేటికోట వెళ్లే రహదారిలో ఉధృతంగా ప్రవహిస్తున్న కొల్లేరు

నిలకడగా కొల్లేరు

- ఎగువన కొంత మేర తగ్గుదల
- ముంపులోనే పంట పొలాలు

కైకలూరు/ మండవల్లి, సెప్టెంబరు 14 : కొల్లేరులో వరద ఉధృతి నిలకడగా ఉన్నది. ఎగువ ప్రాంతంలో కొంత వరద ఉధృతి తగ్గింది. మండవల్లి మండలం కొల్లేరు గ్రామాల్లో వరద ఉధృతి తగ్గింది. కైకలూరు- ఏలూరు ఆర్‌అండ్‌బీ రహదారిపై నీటి ప్రవాహం తగ్గడంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. ఈ రహదారిలో మరో రెండు రోజుల్లో ప్రజల రాకపోకలకు అనుమతి ఇచ్చే పరిస్థితి నెలకొంది. గ్రామాలు ముంపు నీటిలోనే మగ్గుతున్నాయి. పంటపొలాలు ముంపు నీటితో పూర్తిగా మునిగిపోయాయి. అయ్యవారిరుద్రవరం, పెరికెగూడెం, లింగాల, కానుకొల్లు గ్రామాల్లో వరిపొలాలు ముంపు బారిన పడడంతో రైతులు నష్టపోయారు. పంట నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారు. ముంపు నీరు తగ్గాలంటే మరో వారం రోజులు పట్టవచ్చని లంక గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. కైకలూరు మండలంలో కొల్లేరు పరిస్థితి నిలకడగా ఉంది. పెంచికలమర్రు నుంచి కొల్లేటి కోట పెద్దింటి అమ్మవారి ఆలయానికి వెళ్లే రహదారిపై నాలుగు అడుగుల మేర వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. పెంచికలమర్రు నుంచి బోట్లలో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. వారం రోజులుగా రహదారులు ముంపులో ఉండడంతో ప్రజలు నిత్యావసర వస్తువులు, గ్యాస్ బండలకు ఇబ్బందులు పడుతున్నారు. పెంచికలమర్రు- కొట్టాడ, గోకర్ణపురం- పైడిచింతపాడు రోడ్లు ముంపులోనే ఉన్నాయి.

తగ్గని గోదావరి వరద

వేలేరుపాడు : గోదావరి వరదల కారణంగా ఐదు రోజుల నుంచి మండలంలోని ప్రధాన రహదారులన్నీ ముంపులోనే ఉన్నాయి. శనివారం సాయంత్రం వరకు కూడా మండలంలోని 30 గ్రామాలకు వెళ్లే రహదారులు ముంపులోనే ఉన్నాయి. వేలేరుపాడు-రుద్రమ్మకోట, వేలేరుపాడు-కోయిదా రహదారులపై వరద నిలిచి ఉండడంతో ఈ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలం వద్ద నీటిమట్టం స్వల్పంగా పెరుగుతోంది. ప్రస్తుతం పెరిగే వరద కారణంగా అంతగా ఇబ్బందులు ఉండకపోవచ్చని సీడబ్ల్యూసీ అధికారులు చెబుతున్నారు.


వరద ముంపులోనే రుద్రమ్మకోట రహదారి

కొత్త సరుకు.. రావాల్సిందే!



కొత్త మద్యం విధానం కోసం అందరూ పడిగాపులే. పాత సరుకు పోయి ఏ తరహాలో తాము కోరుకుంటున్న సరుకు వస్తుందా.. రాదా అనే టెన్షనే. మద్యం దుకాణాలు చేజిక్కించుకునేందుకు ఎన్నడూ బయటకు రాని వ్యక్తులు సిండికేట్ల రూపంలో ప్రత్యక్షం. ఇప్పటికే ఈ రంగంలో ఆరితేరిన వారంతా ఈ విషయంలో అమీతుమీ తేల్చుకోవాలనే ఆతృత. ఇప్పటికే జగన్ సర్కార్ ప్రవేశపెట్టిన మాల్స్‌లో సరుకు క్రమేపీ తగ్గించేశారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో కొన్ని సరుకులు మాత్రమే అందుబాటులో ఉంచుతు న్నారు. ఇప్పుడు ఎవరిని కదిపినా గత టీడీపీ హయాంలో ఉన్న విధానమే తిరిగి రాబోతుందన్న తహతహ.

- ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి

నూతన ఎక్సైజ్ విధానంపై అంతటా ఉత్కంఠ

- ఏం జరగబోతుందో తెలుసుకోవడానికే అత్యధికుల ఆసక్తి
- 'జే' బ్రాండ్‌లు పోయి..కొత్త బ్రాండ్‌ల కోసం మద్యం ప్రియుల ఎదురుచూపులు
- మద్యం దుకాణాల సంఖ్య పెరగబోతోందంటూ ప్రచారం
- మద్యం వ్యాపారం వైపు తొంగిచూస్తున్న కొత్త ముఖాలు
- ఇప్పటికే దుకాణాలు తమ ఆధీనంలో ఉండేలా ఎత్తుగడలు
- ప్రస్తుతం మాల్స్, దుకాణాల్లో మూడొంతులు తగ్గిన స్టాక్

కొత్త పాలసీలో ఏం ఉండబోతుంది..

మరో రెండు వారాల్లోనే కొత్త మద్యం విధానం రాష్ట్రం ఎదుట సాక్షాత్కరించబోతుంది. మద్యం ప్రియులంతా ఈ విధానంపైనే ఎదురు చూస్తున్నారు. తాము ఆశించినట్టుగా 2019 ముందు వరకు ఉన్న మద్యం సరుకు అంత తిరిగి మార్కెట్‌లోకి తిరిగివస్తుందని భావిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలు కొత్త జిల్లాలుగా విడిపోయిన తర్వాత జిల్లా ప్రాతిపదికనే దుకాణాలు పెంచడం, లేదా తగ్గించడం జరుగుతుందని ఇప్పటికే ఒక స్పష్టత వచ్చేసినట్టు ప్రచారం. ఉమ్మడి పశ్చిమలోని ఏలూరు నగరంలో దాదాపు 10-12 బార్‌లు, 27-30 మద్యం దుకాణాలు ఉండేవి. జగన్ సర్కార్ వీటి సంఖ్యను కుదించింది. మద్యం దుకాణాల సంఖ్యను 22గా తేల్చింది. ఇంకోవైపు సూపర్‌బజార్‌ను తలపించే మాల్స్‌కు శ్రీకారం చుట్టి అమ్మకాల ఒరవడిని పెంచింది. కొత్త మద్యం విధానంలో ఈ మాల్స్‌కు మంగళం పాడబోతున్నారంటూ ప్రచారం. దానికి తగ్గట్టుగానే గడిచిన 45 రోజులుగా మాల్స్‌లో ఇంతకు ముందున్న సరుకు విడుదల కాస్తా ఈమధ్యన పూర్తిగా తగ్గించివేశారు. వాస్తవానికి జగన్ హయాంలో మద్యపాన నిషేధం పేరిట హడావుడి చేసి చివరకు ఎడాపెడా రకరకాల బ్రాండ్‌లను మార్కెట్‌లోకి చొప్పించి మద్యం ప్రియులకు బలవంతంగా అంటగట్టారు. ఇదే నగరాలతోపాటు గ్రామాల్లోను వందలాది మంది యువకుల ప్రాణాలు గాలిలో కలిసేలా చేశాయంటూ ఆరోపణ లున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త మద్యం పాలసీలో దుకాణాల సంఖ్యను పెంచడం, గతంలో మాదిరిగానే ఇవన్నీ ప్రభుత్వం నిర్వహించే వేలం పాటల్లో దక్కించుకున్న ప్రైవేటు వ్యక్తులు నిర్వహించే పరిస్థితులు ఈసారి కూడా తిరిగి పునరావృతం అయ్యేలా ఉన్నాయి. అయితే గతంలో మద్యం దుకాణాలకు నిర్వహించే వేలంలో నాన్‌రీఫండ్ పేరిట ప్రతి దుకాణంకు రూ.లక్ష ఉండగా, ఈసారి అది రూ.రెండు లక్షలకు పెంచబోతున్నారు. ఎవరైతే వేలం పాటలో పాల్గొంటారో వారంతా ప్రభుత్వం నిర్దేశించిన ధరావత్తును విధిగా చెల్లించాల్సిందే. దుకాణం దక్కినా, దక్కకపోయినా ఈ ధరావత్తు సొమ్ము ప్రభుత్వ ఖాతాలోనే జమ అవు తుంది. జగన్ హయాంలో ఎవరూ చూడని, వినని దాదాపు 22 రకాల బ్రాండ్‌లన్నీ వచ్చిపడ్డాయి. ఇప్పుడావన్నీ మాయమవుతాయి. ఆ స్థానంలో అందరూ కోరుకునే బ్రాండ్‌లకే ప్రాధాన్యత ఇవ్వబోతున్నట్టు చెబుతున్నారు.

కొత్త ముఖాల ఆతృత ..

కొత్త మద్యం విధానం ప్రకటించనేలేదు. అయినా మద్యం వ్యాపారంతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు కూడా ఈసారి రంగంలోకి దిగి దుకాణాలను చేజిక్కించుకోవాలని ఆతృతతో ఉన్నారు. ఇంతకుముందు ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే మద్యం వ్యాపారంలో కాస్తంత పెట్టుబడులు పెట్టేవారు. ఈసారి అటువంటి వారికి దీటుగా ఐదుగురి నుంచి పది మంది వరకు ఒక సిండికేట్‌గా మారి తమ ప్రాంతంలో దుకాణాల వేలంలో పాల్గొనాలని ఆతృత పడుతున్నారు. ఏలూరు నగరంతో పాటు నియోజకవర్గ కేంద్రాల్లోను కొన్ని దుకాణాలను గుర్తించి అవి తమ ఆధీనంలోనే ఉండేలా ఇప్పటికే ఎత్తుగడలు వేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యేతో పనిలేకుండా ముందుగా రంగంలోకి దిగడం, ఆ తరువాతే ఎమ్మెల్యేతో పాటు ఇతర నేతలను సంప్రదించాలని భావిస్తున్నవారు లేకపోలేదు. ఏలూరు నగరంలో దుకాణాల సంఖ్య ఈసారి 25కుపైగానే ఉంటాయని అంచనా వేస్తున్న ఇంకొందరు ఆ దిశగానే రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

సెబ్ రద్దుతో ఎక్సైజ్‌లో సంబరాలు

ఎప్పుడైతే గత ప్రభుత్వంలో సెబ్‌ను ఏర్పాటు చేసి దానిలోనే ఎక్సైజ్‌ను విలీనం చేశారో అప్పటి నుంచి ఎక్సైజ్ శాఖ తన ఉనికిని కోల్పోయింది. కొద్ది రోజుల క్రితం కూటమి ప్రభుత్వం సెబ్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటిస్తూ ఇకముందు ఎక్సైజ్ శాఖకు పూర్వ వైభవం తెస్తామని ప్రకటించింది. దీంతో ఎక్సైజ్‌శాఖలో ఉన్న అధి కారులు, సిబ్బంది ఆనందానికి హద్దుల్లేకుండా పోయింది. ఏకంగా వీరే పలుచోట్ల చంద్రబాబు, పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకాలతో తాజా నిర్ణయంపై తమ సంతోషాన్ని, మద్దతును ప్రకటించారు. అక్టోబరు ఒకటో తేదీ నుంచి మునుపటి మాదిరిగానే తాము కూడా కీలకంగా మారబోతున్నామన్న సంతృప్తి స్పష్టంగా ఎక్సైజ్‌లో కనిపిస్తోంది. అందుకనే ఈనెల 30 వరకు ఎక్సైజ్ బదిలీలను సైతం ప్రభుత్వం పొడిగించింది.

సరుకుపై టెన్షన్..

కొత్త మద్యం విధానంపై మద్యం వ్యాపారులే కాకుండా సాధారణ జనం తెగ టెన్షన్ పడిపోతున్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో కొన్ని బ్రాండ్‌లు పూర్తిగా అదృశ్యమైన విషయాన్ని గుర్తు చేస్తూనే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అయినా అందరూ ఆశించినట్టుగా కొత్త బ్రాండ్‌లు మళ్ళీ రోడ్డెక్కుతాయన్న భావనతో ఉన్నవారూ లేకపోలేదు. ఇంతకుముందు కనపడని ఇంపీరియల్ బ్లూ, ఎంసీ విస్కీ వంటి రకాలన్నీ ఇప్పటికే స్టాక్ పాయింట్లకు చేరుకున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం మద్యం దుకాణాల్లో సరుకు అంతటిని పూర్తిగా తగ్గించి వేశారు. మాన్షన్‌హౌస్ బ్రాండ్ రకాలు పూర్తిగా మాయమైపోయాయి. ఆఖరుకి మాల్స్‌లోనూ ఇదే తరహా పరిస్థితి. గడిచిన వారం రోజులుగా మాల్స్ అన్నింటికీ రోజూ ఇచ్చే స్టాక్స్ శాతాన్ని మూడొంతులు తగ్గించేశారు. దీనినిబట్టి చూస్తే కొత్త పాలసీలో మాల్స్‌లు ఉంటాయా, లేదా అనేది ప్రధాన చర్చగా మారింది. ఇదే తరుణంలో దుకాణాల్లోను కేవలం రెండు, మూడు రకాల బ్రాండ్‌లను మాత్రమే ఉంచి అమ్మకాలు సాగిస్తున్నారు బీరు విషయానికి వచ్చేసరికి పేరొందిన బీర్ కంపెనీల బ్రాండ్‌లన్నీ బార్‌లలో పుష్కలంగా లభిస్తున్నాయి. అదే దుకాణాల్లో మాల్స్‌లో మాత్రం మచ్చుకైనా కనిపించడంలేదని మద్యం ప్రియులు తీవ్ర ఆగ్రహంతోనే ఉన్నారు.

ఖరీఫ్‌కు.. వానదెబ్బ!



ఈ సీజన్‌లో అధిక వర్షపాతం నమోదు

- సెప్టెంబరులో ఇప్పటి వరకు 206 శాతం రికార్డు వర్షపాతం నమోదు
- డ్రెయినేజీ వ్యవస్థ, కాల్వల పూడికతీత సక్రమంగా లేకే పంటల నీటిపాలు
- మరోవైపు మెట్టలో భారీగా పెరగనున్న భూగర్భ జలాలు

ఏలూరు సిటీ, సెప్టెంబరు 14 : అతివృష్టి. అనావృష్టి పరిస్థితులతో ఖరీఫ్ సాగు ప్రారంభమైంది. జూన్ నుంచే సాధారణం కన్నా అధికంగా వర్షపాతాలు నమోదు కావడంతో సార్వా సాగులో వరి, పత్తి, మిరప, అపరాలు పంటలు ముంపునకు గురయ్యాయి. జూన్, జూలై, సెప్టెంబరు నెలల్లో సాధారణం కన్నా అత్యధికంగా గత రెండు దశాబ్దాల్లో లేని విధంగా వర్షపాతం నమోదు కావడం విశేషం. ఆగస్టులో సాధారణ వర్షపాతమే జిల్లాలో నమోదైంది. గత ఐదేళ్లలో కాల్వలు పూడిక తీతలు, డ్రెయినేజీ వ్యవస్థలను పట్టించు కోకపోవడంతో జిల్లాలో పంట పొలాలు, గ్రామాలు ముంపునకు గురి కాక తప్పలేదు. మరోపక్క బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనాలు, వాయుగుండా ల కారణంగా కురిసిన అధిక వర్షాల వల్ల జిల్లాలో తమ్మిలేరు, ఎర్రకాల్వ, గోదావరి, బుడమేరు, కొల్లేరు వరద ముంపులో వేలాది ఎకరాలు పంట ముంపునకు గురైంది.

ఈసారి జూన్ నుంచి సెప్టెంబరు 12వ తేదీ వరకు గల వర్షపాతాలు పరిశీలిస్తే సెప్టెంబరులో సాధారణం కన్నా అధికంగా 206 శాతం సరాసరి వర్షపాతం నమోదు కావడం విశేషం. ఈనెలలోనే పెదవేగి మండలంలో సాధారణ వర్షపాతం కన్నా 435 శాతం అధికంగా వర్షపాతం నమోదైంది. ఇది రికార్డుస్థాయి వర్షపాతంగా పేర్కొనవచ్చు. జూన్‌లో సాధారణం కన్నా 82 శాతం, జూలైలో సాధారణం కన్నా అధికంగా 69.8 శాతం వర్షపాతాలు నమోదైనట్టు జిల్లా ప్రణాళికా శాఖ నివేదికలు చెబుతున్నాయి. అయితే విశేషమేమిటంటే ఇంత భారీగా వర్షాలు కురిసినా పలు ప్రాంతాల్లో చెరువులు నిండ లేదని చెబుతున్నారు. కొన్నేళ్లుగా జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. ప్రస్తుతం కురిసిన వర్షాలు భూగర్భ జలాల అభివృద్ధికి ఎంతో తోడ్పాటునిచ్చాయని చెప్పవచ్చు. ఖరీఫ్‌లో వరి సాగు లక్షా 90వేల ఎకరాల్లో సాగు చేయగా జిల్లాలో ఇంకా 4 వేల ఎకరాల్లో వరి, ఇతర పంటలు ముంపులోనే ఉన్నాయి.



జిల్లాలో అధిక వర్షపాతాలు ఇలా..

- జూన్‌లో జిల్లాలోని 27 మండలాల్లో 24 మండలాల్లో సాధారణం కన్నా అధికంగా వర్షపాతం నమోదైంది. జిల్లాలో జూన్‌లో 112.5 మిల్లీ మీటర్లు సరాసరి వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 204.8 మి.మీ వర్షపాతం నమోదైంది. 82 శాతం అధికంగా వర్షపాతం నమోదైంది. జిల్లాలోని చాట్రాయి, ఆగిరిపల్లి, టి.నరసాపురం మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. ముదినేపల్లి మండలంలో సాధారణం కన్నా అత్యధికంగా 285 శాతం నమోదైంది. ఇక్కడ సాధారణ వర్షపాతం 72.1 మి.మీ కాగా 277.4 మి.మీ వర్షపాతం నమోదైంది. కలిదిండి మండలంలో 250 శాతం అధికంగా వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం 81.1 మి.మీ కాగా 283.8 మి.మీ వర్షపాతం నమోదైంది. పెదవేగి మండలంలో 278 శాతం అధికంగా నమోదైంది. ఇక్కడ సాధారణ వర్షపాతం 81.4 మి.మీ కాగా 307.8 మి.మీ వర్షపాతం నమోదైంది.
- జూలైలో జిల్లాలోని 27 మండలాల్లో 23 మండలాల్లో సాధారణం కన్నా అత్యధికంగా వర్షపాతం నమోదైంది. జిల్లాలో సాధారణ వర్షపాతం 242.9 మి.మీ కాగా 412.5 మి.మీ సరాసరి వర్షపాతం నమోదైంది. 69.8 మి.మీ అధిక వర్షపాతం నమోదైంది. ఈ నెలలో కలిదిండి, ఆగిరిపల్లి, మండవల్లి , పెదపాడు మండలాల్లో సాధారణ వర్షపాతమే నమోదు కాగా పెదవేగి మండలంలో అత్యధికంగా 159 శాతం వర్షపాతం నమోదైంది. ఈ మండలంలో 215.5 మి.మీ సాధారణ వర్షపాతం కాగా 558 మి.మీ వర్షపాతం నమోదైంది. వేలేరుపాడు మండలంలో 140 శాతం అధిక వర్షపాతం నమోదైంది. ఈనెలలో ఆ మండలంలో సాధారణ వర్షపాతం 336.1 మి.మీ కాగా 806 మి.మీ నమోదైంది. బుట్టాయిగూడెం మండ లంలో 127 శాతం అధికంగా నమోదైంది. ఇక్కడ సాధారణ వర్షపాతం 288.1 మి.మీ కాగా 652.9 మి.మీ నమోదైంది.
- ఆగస్టులో సాధారణ వర్షపాతం కన్నా ఒక శాతం తక్కువగా జిల్లాలో సరాసరి వర్షపాతం నమోదైంది. విశేషం ఏమిటంటే జూన్, జూలై నెలల్లో జిల్లాలో సాధారణం కన్నా మించి వర్షపాతాలు నమోదైనా ఆగస్టులో మాత్రం ముసునూరు, చాట్రాయి, ఏలూరు, దెందులూరు, భీమడోలు, జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం మండలాల్లో సాధారణం కన్నా తక్కువగా వర్షపాతం నమోదైంది. ఈనెలలో 10 మండ లాల్లో సాధారణ వర్షపాతం, 10 మండలాల్లో సాధారణం కన్నాఅధికంగా వర్షపాతం నమోదైంది. ఈ నెలలో సాధారణ వర్షపాతం 238.8 మి.మీ కాగా 237.1 మి.మీ సరాసరి వర్షపాతం నమోదైంది. ఈ నెలలోనే జిల్లాలో వేసవిని తలపించేలా ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో సాగు నీటి ఇబ్బందులు తలెత్తాయి. దీంతో అనావృష్టి పరిస్థితులు చోటు చేసుకున్నాయని భావించారు.
- సెప్టెంబరులో 14వ తేదీ వరకు కురిసిన వర్షపాతాలు పరిశీలిస్తే కేవలం జిల్లాలో 7 నుంచి 9 రోజులు మాత్రమే వర్షపాతాలు నమోదయ్యాయి. ఈనెలలో 14వ తేదీ వరకు సాధారణ వర్షపాతం 71.8 మి.మీ కాగా 219.5 మి.మీ సరాసరి వర్షపాతం నమోదైంది. అంటే 206 శాతం అధికంగా వర్షపాతం నమోదైంది. పెదవేగి మండలంలో సాధారణం కన్నా అత్యధికంగా 435 శాతం వర్షపాతం నమోదైంది. ఇక్కడ సాధారణ వర్షపాతం 52.9 మి.మీ కాగా 283 మి.మీ నమోదైంది. ఆగిరిపల్లి మండలంలో సాధారణం కన్నా అధికంగా 425 శాతం వర్షపాతం నమోదైంది. ఇక్కడ సాధారణ వర్షపాతం 70.9 మి.మీ కాగా 372.3 మి.మీ వర్షపాతం నమోదయింది. కైకలూరు మండలంలో సాధారణం కన్నా అధికంగా 360 శాతం వర్షపాతం నమోదైంది. ఈ మండలంలో సాధారణ వర్షపాతం 57.9 మి.మీ కాగా 266.2 మి.మీ వర్షపాతం నమోదయింది. ఇంకా జిల్లాలోని 27 మండలాల్లో అధిక వర్షపాతాలే నమోదయ్యాయి. చాలా ప్రాంతాల్లో 300 శాతం దాటి అధిక వర్షపాతాలు నమోదు కావడం విశేషం.



ఏలూరులో ఉద్యోగమేళా

నిరుద్యోగ యువతకు ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఏలూరు గిరిజన భవన్‌లో శనివారం ఎంపీ మహేశ్ కుమార్ యాదవ్ జాబ్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11 లీడింగ్ కంపెనీలు పాల్గొన్నాయి. 1,226 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు. అర్హతలు ఉన్న వారికి కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రతిభ చూపిన 566 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. వీరికి ఉద్యోగ నియామక పత్రాలను ఎంపీ అందజేశారు. -7 పేజీలో

రూ.కోటి 30 లక్షలు విరాళం



వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయనిధికి వీఆర్వోల సంఘం కోటి 30 లక్షలు విరాళం అందజేసింది. రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిర్యాల లక్ష్మీనారాయణ, కృష్ణా జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎస్.నరసింహారావు, ప్రచార కార్యదర్శి ఎ.నళినికుమార్, ముఖ్యమంత్రి చంద్రబాబును శుక్రవారం అమరావతిలో కలిసి ఈ మేరకు అందించారు. - ఏలూరు రూరల్

సేల్స్ రంగంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే ఆంధ్రజ్యోతి మీకు మంచి అవకాశం కల్పిస్తుంది మీరు చేయవలసినదల్లా ఆంధ్రజ్యోతి దినపత్రికకు చందాదారులను చేర్పించటమే
- సేల్స్ రంగంలో అనుభవజ్ఞులైన వారితో మీకు శిక్షణ ఇప్పిస్తాం.
- బుక్‌చేసిన కాపీ ఒక్కింటికి రూ.200/- చొప్పున కమీషన్ ఇవ్వబడును.
- నెలకు సుమారు రూ.20,000/- పైన ఆదాయం పొందే అవకాశం.
- ప్రయాణపు ఖర్చులు అదనంగా ఇవ్వబడును.

వయస్సు : 19-30 సం॥ల యువతీ, యువకులు. విద్యార్హత : ఎస్.ఎస్.సి ఆపైన...
ఆసక్తి గలవారు సంప్రదించగలరు.
- భీమవరం పాలకొల్లు,గణపవరం : 80749 33905
- తణుకు,మార్టేరు, నిడదవోలు : 99854 11558
- తాడేపల్లిగూడెం,కొయ్యలగూడెం : 82473 56499
- జంగారెడ్డిగూడెం, చింతలపూడి : 81214 44345
- ఏలూరు, భీమడోలు : 99854 11557
- కొవ్వూరు, పోలవరం : 99121 76666

ఎ.సి.యం. : 9985411552, బ్రాంచ్ మేనేజర్ : 9985411541

కెనరా బ్యాంక్ Canara Bank
చింతలపూడి బ్రాంచ్ (6310)
డి.నెం. 101-102, గ్రౌండ్ ఫ్లోర్, మెయిన్ రోడ్డు, చింతలపూడి. ✆ 8333813823

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
మెస్సర్స్ ఛాయ ట్రేడర్స్, హెచ్.నెం. 18 1P, పోతునూరు, చింతలపూడి, ఏలూరు-534460 ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీమతి సీలం ఛాయాదేవి, భర్త: సీలం శ్రీనివాసరావు, డి.నెం. 21-79, సూరి సీతారామ మందిరం, సూళ్లూరుపేట-521201.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధలనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ మెస్సర్స్ ఛాయ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి సీలం ఛాయాదేవి వారిని బకాయి రూ. 1,05,52,164.65 (అక్షరాల ఒక కోటి ఐదు లక్షల యాభై రెండు వేల నూట అరవై నాలుగు రూపాయలు మరియు అరవై ఐదు పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, చింతలపూడి బ్రాంచ్ అధీకృత అధికారి తేది 13-10-2023న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 03-01-2024 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రజ్యోతి (తెలుగు) & ది హిందూ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.05-01-2024న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 13-10-2023 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ.1,05,52,164.65 (అక్షరాల ఒక కోటి ఐదు లక్షల యాభై రెండు వేల నూట అరవై నాలుగు రూపాయలు మరియు అరవై ఐదు పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 03-09-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: చింతలపూడి కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
స్పెషలైజ్డ్ ఎస్ఎంఇ బ్రాంచ్ (13620)
ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-534002
✆ 08812-230618, 9440905113

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
(1) శ్రీ ప్రసాదపు శ్రావణ కుమార్, తండ్రి: శ్రీ ప్రసాదపు సాయి బాబు, మాదేపల్లి గ్రామం, ఏలూరు మండలం, జాలిపూడి పోస్ట్-534004 (ఋణగ్రహీత).
హామీదారులు: (1). శ్రీ ప్రసాదపు వెంకటేశ్వర రావు, తండ్రి: శ్రీ ప్రసాదపు నాగభూషణం, మాదేపల్లి గ్రామం, ఏలూరు మండలం, జాలిపూడి పోస్ట్-534004. (2). శ్రీ అంగులూరి ఏడుకొండలు, తండ్రి: అంగులూరి లక్ష్మయ్య, డి.నెం.1-62, మాదేపల్లి గ్రామం, ఏలూరు మండలం, జాలిపూడి పోస్ట్-534004.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధలనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ శ్రీ ప్రసాదపు శ్రావణ కుమార్, తండ్రి: శ్రీ ప్రసాదపు సాయి బాబు వారిని బకాయి రూ. 37,20,485.70/- (అక్షరాల ముప్పై ఏడు లక్షల ఇరవై వేల నాలుగు వందల ఎనభై ఐదు రూపాయలు మరియు డెబ్బై పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, ఏలూరు ఎస్ఎంఇ బ్రాంచ్ అధీకృత అధికారి 01-09-2018 తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 21-01-2021న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రజ్యోతి (తెలుగు) & ది హిందూ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.26-01-2021న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 01-09-2018 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ. 37,20,485.70/- (అక్షరాల ముప్పై ఏడు లక్షల ఇరవై వేల నాలుగు వందల ఎనభై ఐదు రూపాయలు మరియు డెబ్బై పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 03-09-2024, ప్రదేశం: ఏలూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
స్పెషలైజ్డ్ ఎస్ఎంఇ బ్రాంచ్ (13620)
ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-534002
✆ 08812-230618, 9440905113

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
(1) శ్రీమతి ప్రసాదపు శారద, భర్త: వెంకటేశ్వర రావు, హెచ్.నెం.6-21, మాదేపల్లి గ్రామం, ఏలూరు మండలం, జాలిపూడి పోస్ట్, ఏలూరు మండలం, ఏలూరు-534002.
(2) శ్రీమతి ప్రసాదపు లక్ష్మి, భర్త: సాయి బాబు, హెచ్.నెం.6-21, మాదేపల్లి గ్రామం, జాలిపూడి పోస్ట్, ఏలూరు మండలం, ఏలూరు-534002.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధలనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ శ్రీమతి ప్రసాదపు శారద & శ్రీమతి ప్రసాదపు లక్ష్మి వారి బకాయి రూ. 5,61,14,198.34/- (అక్షరాల ఐదు కోట్ల అరవై ఒక లక్ష పద్నాలుగు వేల నూట తొంభై ఎనిమిది రూపాయలు మరియు ముప్పై నాలుగు పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, ఏలూరు ఎస్ఎంఇ బ్రాంచ్ అధీకృత అధికారి 30-09-2020 తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 21-01-2021న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రజ్యోతి (తెలుగు) & ది హిందూ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.26-01-2021న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 30-09-2020 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ. 5,61,14,198.34/- (అక్షరాల ఐదు కోట్ల అరవై ఒక లక్షల పద్నాలుగు వేల నూట తొంభై ఎనిమిది రూపాయలు మరియు ముప్పై నాలుగు పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 03-09-2024, ప్రదేశం: ఏలూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఎత్తుకు పైఎత్తులు

భీమవరంలో ఉత్సాహంగా అంతర్జాతీయ చెస్ పోటీలు

భీమవరం అర్బన్, సెప్టెంబరు 14: పశ్చిమగోదావరి జిల్లా చెస్ అసోసియేషన్, అనసూయ చెస్ అకాడమీల ఆధ్వర్యంలో అంతర్జాతీయ 1600లోపు రేటింగ్ ఉన్న చెస్ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి పోటీలు భీమవవరంలో రెండో రోజులుగా జరుగుతున్నాయి. పోటీలలో 25 రాష్ట్రాల నుంచి ఇంటర్నేషనల్ రేటింగ్ ఉన్న 405 మంది చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో కొంత మంది 'ఆంధ్రజ్యోతి'తో తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

గ్రాండ్ మాస్టర్ సాధిస్తా : ఎ.సాయిదివ్య, గుంటూరు



మూడేళ్లుగా చెస్ ఆడుతున్నా. అండర్ 15లో ఇంటర్నేషనల్ రేటింగ్‌లో 1511వ స్థానంలో ఉన్నా. 2023లో తమిళనాడులో జరిగిన జాతీయస్థాయి పోటీలో మొదటి స్థానంలో నిలిచా. ఇప్పటి వరుకు రాష్ట్రస్థాయిలో 8, జిల్లా స్థాయిలో 15 వరకు బహుమతులు సాధించా. రానున్న రోజులలో చెస్ గ్రాండ్ మాస్టర్ టైటిల్ సాధించలన్నదే లక్ష్యం.

చెస్‌లో మరింతగా రాణించాలి : ఐ.రాధాకుమారి, భీమవరం



చిన్నప్పటి నుంచి చెస్ అంటే ఇష్టం. అప్పట్లో నేర్చుకోవడం కుదరలేదు. ఇప్పుడు పిల్లలకు నేర్పించాలనే ఉద్దేశంతో చెస్ నేర్చుకుని ఇంటర్నేషనల్ స్థాయిలో చెస్ ఆడుతున్నా. ప్రస్తుతం భీమవరం ఎల్ఐసీలో సీనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్నా. 2013లో భోపాల్‌లో జరిగిన ఆలిండియా ఎల్ఐసీ గ్రాండ్ పోటీలలో 3వ స్థానంలో నిలిచా. ఎల్ఐసీ జోనల్ స్థాయి పోటీలలో రెండుసార్లు మొదటి స్థానంలో నిలిచా. చెస్‌లో మరింత ఉన్నత శిఖరాలకు చేరాలన్నదే నా లక్ష్యం.

చెస్ చాలా ఇష్టం : శ్రీకర్ సంతోష్, మహారాష్ట్ర



మేథాశక్తిని పెంపొందించే చెస్ క్రీడ అంటే చాలా ఇష్టం. ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రిపేర్ అవుతూ ఇంటర్నేషనల్ చెస్‌పోటీలు ఆడుతున్నాను. చెస్ క్రీడలో దేశం గర్వించే మంచి క్రీడాకారుడ్ని కావాలన్నదే లక్ష్యం. ప్రస్తుతం 1566 నా ఇంటర్నేషనల్ రేటింగ్. 2019లో మహారాష్ట్రలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో మొదటి స్థానంలో నిలిచాను.

స్వశక్తితో చెస్‌లో రాణిస్తున్నా.. : రాకేష్ గౌడ్, కర్నాటక



ఎవరి దగ్గర కోచింగ్ తీసుకోకుండా స్వశక్తితో చెస్‌లో ఇంటర్నేషనల్ క్రీడాకారుడిగా ఎదిగా. ఎంఎస్సీ సైకాలజీ చదివాను. ప్రస్తుతం కర్నాటకలోని మాండ్య జిల్లాలో చెస్ కోచ్‌గా పనిచేస్తున్నాను. 2018లో తెలంగాణలో జరిగిన జాతీయ స్థాయి చెస్ పోటీలలో 3వ స్థానంలో నిలిచాను.

నేత్రపర్వం... ఏకాదశి ఉత్సవం



ద్వారకాతిరుమల, సెప్టెంబరు 14: శ్రీవారి ఏకాదశి ఉత్సవం క్షేత్రపురవీధుల్లో శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ముందుగా ఆలయంలో తొళక్క వాహనంపై స్వామి,అమ్మవార్లను ఉంచి అర్చకలు ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. అనంతరం ఆలయ ప్రధానరాజగోపురం మీదుగా మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనం క్షేత్రతిరువీధులకు బయలుదేరింది. ప్రతీ ఇంటి ముందు స్వామి, అమ్మవార్లకు భక్తులు హారతులు పట్టారు.

యథావిధిగా అమ్మవారి దర్శనాలు

బుట్టాయగూడెం, సెప్టెంబరు 14:గిరిజనుల ఆరాధ్య దైవం గుబ్బల మంగమ్మతల్లిని ఎప్పటిలాగానే భక్తులు ఆదివారం దర్శించుకోవచ్చని అలయ కమిటీ తెలిపింది. ఏజెన్సీలో వర్షాలు దృష్ట్యా గత వారం అమ్మవారి దర్శనాలను నిలుపుదల చేశామని ఈ వారం యధావిధిగా భక్తులు ఆలయానికి వచ్చి మొక్కుబడులు తీర్చుకోవచ్చన్నారు. ఉదయం 7 గంటలకల్లా భక్తులు ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకుని సాయంత్రం 3 గంటలకల్లా తిరుగు ప్రయాణం చేయాలన్నారు. వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు వస్తున్నందున భక్తులు కమిటీవారికి సహకించాలన్నారు.

మన్యం ధీరుడు ప్రి రిలీజ్



ఎమ్మెల్యే అంజిబాబును సత్కరించిన చిత్ర యూనిట్

భీమవరం టౌన్, సెప్టెంబరు 14: తెలుగు వారు గర్వించదగ్గ వ్యక్తి అల్లూరి సీతారామరాజు, అటువంటి మహనీయుడి చరిత్రతో సినిమా చేయడం గొప్ప విశేషమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. హీరో, నిర్మాత ఆర్‌వీవీ సత్యనారాయణ, నరేష్ డెక్కల దర్శకత్వం వహించిన మన్యం ధీరుడు చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ ను భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీ కళ్యాణ మండ పంలో నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ మహనీయుల చరిత్ర తెలుసుకుని సినిమా చేయడం అంటే ఎంతో కష్టతరమని, ఆనాటి మహనీయుల చరిత్ర ఘట్టాలను సినిమా రూపంలో చిత్రీకరించడం అ భి నందనీయమని అన్నారు. హీరో, నిర్మాత ఆర్ వివి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ చిత్రాన్ని ఈనెల 20న విడుదల చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు కోళ్ళ నాగేశ్వరరావు, కంతేటి వెంకటరాజు, పొత్తూరి బాపిరాజు, వేండ్ర వెంకట స్వామి పాల్గొన్నారు.

కిడ్నీ మార్పు లేకుండా వైద్యం.. డాక్టర్‌కు సత్కారం



డాక్టర్ పి.రేఖను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం టౌన్, సెప్టెంబరు 14 : కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్న వ్యక్తికి కిడ్నీ మార్పు చేయకుండా వైద్య సేవలు అందించడం చరిత్ర లోనే అరుదని, అటువంటి ఘనత భీమవరం ఆడపడుచు సాధించడం గర్వించదగ్గ విషయమని మార్నింగ్ కాఫీ క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు, కో కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్, పీఆర్వో భట్టిప్రోలు శ్రీనివాసరావు అన్నారు. ఇటీవలే కిడ్నీ మార్పుచేయకుండా ట్రీట్‌మెంట్‌తో నయం చేసిన భీమవరం పట్టణ ప్రముఖులు కార్మూరి పెరుమాళ్ల గుప్తా కుమార్తె డాక్టర్ పి.రేఖ (ఏఐజి-హైదరాబాద్)ను ఘనంగా సత్కరించారు. సత్కార గ్రహీత డాక్టర్ రేఖ మాట్లాడుతూ హైదరాబాద్‌లో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి ఎన్నో ఆసుపత్రులకు తిరిగి మావద్దకు వచ్చారని, కిడ్నీ మార్పు చేయకుండా వైద్యసేవలు అందించి పూర్తిగా నయం చేశామని, ఇటువంటి ట్రీట్‌మెంట్ అరుదుగా వస్తాయని, ఇలా చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి
DAILY CLASSIFIEDS
క్లాసిఫైడ్స్ (ప్రతిరోజూ)

PLOT FOR SALE

విజయవాడ-బందర్‌రోడ్డు ORRకు సమీపంలో LP.no, బ్యాంక్‌లోన్, రోడ్లు, డ్రైన్స్, ప్రహరీ రక్షణలో CRDA - లేఅవుట్‌లో గజం 10,000 -13,000 వరకు Ph: 95052 71297 (నో బ్రోకర్స్) AJB -194971

వధువు కావలెను

మాల (క్రిష్టియన్స్) సెకండ్ మ్యారేజ్ వయస్సు 43 సం॥ ఎత్తు 5/6 చదువు ప్రవేటు కాలేజి లెక్చరర్ మంచి జీతం వరుడికి వధువు కావలెను. సెల్: 9676982230 AJD:199512

FINANCE

గవర్నమెంట్ ఎంప్లాయిస్‌కి, రిటైర్డ్ పెన్షనర్లకి సులభవాయిదాలలో ఫైనాన్స్ మరియు ఇళ్ళు, స్థలాలపైన బ్యాంకులోను ఉన్నా సరే సెకండ్ మార్ట్‌గేజ్‌పై లోను 10లక్షల లోపు చెయ్యబడును. (సిబిల్ చూడబడదు) సెల్: 9666547338 AJH-186739

FINANCE

గవర్నమెంట్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు (కేంద్ర/రాష్ట్ర), ప్రభుత్వ ఉద్యోగస్తులకు (కేంద్ర / రాష్ట్ర) సులభ వాయిదాల పద్ధతిలో వెంటనే ఫైనాన్స్ చేయబడును. వెంకటేశ్వర ఫైనాన్స్. Govt. Reg.No.176/2019. Cell: 9550648668 AJD:186738

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

పరిశ్రమలు తెస్తాం... ఉపాధి కల్పిస్తాం

ఏలూరు ఎంపీ పుట్టా





నియామక పత్రం అందజేత

జాబ్ మేళాలో మాట్లాడుతున్న ఏలూరు ఎంపీ మహేశ్‌కుమార్, ఉద్యోగాల ఖాళీల వివరాలు చూసుకుంటున్న అభ్యర్థులు

ఏలూరు టూటౌన్, సెప్టెంబరు 14: ఏలూరుకు పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ అన్నారు. ఏలూరు గిరిజన భవన్‌లో నిరుద్యోగ యువతకు ఎంపీ జాబ్‌మేళా నిర్వహించారు. జాబ్ మేళాలో 11 లీడింగ్ కంపెనీలు పాల్గొన్నాయి. మేళాను ప్రారంభించిన ఎంపీ మాట్లాడుతూ 'గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కంపెనీలు పెట్టాలంటే పారిశ్రామికవేత్తలు భయపడేవారు. ఇప్పుడు పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి క్యూకడుతున్నారు. ఎన్నికల్లో నేను ఇచ్చిన వాగ్దానం మేరకు ఏలూరుకు పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా. యువత ఎవరూ నిరాశ చెందవద్దు. ఉద్యోగాలకు కొదవ లేదు. యువత స్కిల్స్ నేర్చుకోవాలి. స్కిల్స్ లేకే ఎంతో మంది విద్యార్థులు ఉద్యోగాలు కోల్పోతున్నారు. అందుకే స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో కూడా యువతకు శిక్షణ ఇస్తున్నాం. ప్రభుత్వ ప్రయోజనాలు పొందాలంటే యువత కష్టపడాలి. ఎవరూ పెద్ద పెద్ద నగరాలకు వెళ్ళకుండానే వారున్నచోట ఉద్యోగాలు కల్పించడానికి కూటమి ప్రభుత్వం నడుం బిగించింది' అని ఎంపీ అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎంపీ చెప్పారు. ఏలూరుకు స్కిల్ ఇన్‌క్యూబేషన్ సెంటర్ తీసుకొస్తామన్నారు.

566 మందికి ఉద్యోగాలు

జాబ్ మేళాలో వందలాది మంది నిరుద్యోగ యువత పాల్గొని తమ బయోడేటాలను ఆన్‌లైన్ చేసుకున్నారు. కొంత మందికి కొన్ని కంపెనీలు అక్కడికక్కడే ఉద్యోగాలు ఇచ్చాయి. ఉద్యోగ నియామక పత్రాలను ఎంపీ మహేష్‌కుమార్ యువతకు అందజేశారు. యాపిల్ మొబైల్, జేపీఎల్ స్పీకర్స్, జోయ లుకాస్ ఇండియా, మెడ్‌ప్లస్, అపోలో ఫార్మసీ, వల్లి ఎంటర్ ప్రైజెస్, తదితర కంపెనీలు పాల్గొన్నాయి. మేళాకు 1226 మంది హాజరవ్వగా 566 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసి నియామకపత్రాలు అందించారు. కాట్రు బాలు, మాగంటి హేమసుందర్, ఎం.చింతయ్య, నందిగం బాబి, దాసరి ఆంజనేయులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 2,466 కేసులు పరిష్కారం

ఏలూరు క్రైం, సెప్టెంబరు 14 : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో శనివారం రాత్రి 8 గంటల వరకు జరిగిన లోక్ అదాలత్‌లో 2466 కేసులు రాజీ చేయడం జరిగిందని న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.రత్న ప్రసాద్ చెప్పారు. ఏలూరులోని ప్రముఖ వాణిజ్య సంస్థల మధ్య ఉన్న చెక్ బౌన్స్ కేసులో ఐదు కోట్ల 50 లక్షల రూపాయలకు రాజీచేయడం జరిగిందని అన్నారు. గత 17 సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న భూ సేకరణకు సంబంధించిన రెండు కేసులను పరిష్కరించడంతో పాటు ఒక వాహన ప్రమాద భీమా కేసులో 50 లక్షల రూపాయలను పరిహారంగా బాధితులకు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో పరిష్కరించిన కేసుల్లో 2149 క్రిమినల్ కేసులు, 193 సివిల్ కేసులు, 124 వాహన ప్రమాద భీమా కేసులు ఇవి కాక 130 ప్రీలిటికేషన్ కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు.

ఈఎన్‌టీ శస్త్ర చికిత్సలో విప్లవాత్మక మార్పులు



అవార్డు గ్రహీతలకు సత్కారం

భీమవరం క్రైం, సెప్టెంబరు 14 : ప్రపంచ వైద్యరంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల్లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. స్థానిక రాధాకృష్ణ కాన్ఫరెన్స్ హాల్‌లో మూడు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి చెవి, ముక్కు, గొంతు వైద్యుల 42వ వార్షిక సమావేశంలో మోషేన్‌రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ప్రజలకు వ్యాధుల పట్ల అవ గాహన అవసరమని, లోపాలను ముందే గమనిస్తే పరిష్కార మార్గాలు ఎన్నో ఉంటా యన్నారు. రాష్ట్ర చెవి, ముక్కు, గొంతు వైద్యుల యూనియన్ తరపున పద్మశ్రీ జేఎమ్ హ్యాన్స్, పద్మశ్రీ డా.మిలింద్ వికీర్ తనే, డా.కేకే రామలింగంలను సత్కరించారు. భీమవరం పట్టణానికి చెందిన చెవి, ముక్కు, గొంతు వైద్యులు డా.నడింపల్లి రాజన్‌రాజుకు రాష్ట్ర యూనియన్ తరుపున జీవిత సాఫల్య పురస్కార అవా ర్డుతో సత్కరించారు. ఏలూరు ఆశ్రమ కళాశాల డైరెక్టర్ రతీదేవి, రాష్ట్ర అధ్యక్షులు నడింపల్లి శంకర్‌కుమార్ వర్మ, డాక్టర్ గొట్టుముక్కల బాలకృష్ణంరాజు, డాక్టర్ శేఖర్‌రెడ్డి, డాక్టర్ హరినాథ్, డాక్టర్ పీఎస్ఎస్ మూర్తి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం దృష్టికి రైతుల సమస్యలు

భీమవరం రూరల్, సెప్టెంబరు 14 : ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎలా సహకరించాలో ఆంధ్రప్రదేశ్ రైతు కార్యాచరణ సమితి ప్రతిపాదనలు ఇచ్చిందని వాటిని పరిగణనలోకి తీసుకుని అవి కేంద్ర ప్రభుత్వం వరకు వెళ్ళామని రాష్ట్ర రైతు కార్యాచరణ సమితి అధ్యక్షులు పాతపాటి మురళి రామరాజు తెలిపారు. శనివారం భీమవరంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మురళి రామరాజు మాట్లాడుతూ కొన్ని రోజులు క్రితం పంట నష్టపోయిన రైతుల కోసం కలెక్టర్ నాగరాణి బ్యాంకర్లు, రైతు కార్యాచరణ సమితి సమావేశం నిర్వహించారన్నారు.



రావిచెట్టు సెంటర్‌లో మృతదేహంతో రాస్తారోకో చేస్తున్న గ్రామస్థులు

శ్మశానానికి దారి చూపాలంటూ

మృతదేహంతో రాస్తారోకో

పాలకోడేరు, సెప్టెంబరు 14: పాలకోడేరులోని శ్మశాన వాటిక రహదారి వివాదం మళ్ళీ తెరపైకి వచ్చింది. పాలకోడేరు శివారులోని పంతొట్టి వద్ద ఉన్న శ్మశానవాటిక దారి విషయమై కొంత కాలంగా ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారికి, గ్రామంలోని కొంతమందికి మధ్య తగువు నడుస్తున్నది. ఈ క్రమంలోనే శనివారం గ్రామంలో ఒక మహిళ మృతి చెందటంతో ఆ మృతదేహాన్ని పంతొట్టి నివాసాల మధ్య నుంచి తీసుకెళ్ళేందుకు ప్రయత్నం చేశారు. అయితే ఆ ప్రాంత వాసులు ఇటువైపుగా రహదారి లేదని గతంలోనే అధికారులు తెలియపరచటం కూడా జరిగిందని అడ్డు చెప్పడంతో గ్రామంలోని రావిచెట్టు సెంటర్‌లో మృతదేహం పెట్టి గంటపాటు గ్రామస్థులు ధర్నా నిర్వహించారు. దీంతో అటు భీమవరం వైపు ఇటూ తణుకు వైపు వెళ్ళే వాహనాలు, వేండ్ర వైపు వెళ్ళే వాహనదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భీమవరం రూరల్ ఇన్‌చార్జ్ సీఐ కాళీచరణ్, డిప్యూటీ తహసీల్దార్ సూర్యనారాయణరాజు, ఎంపీడీవో గంగాధరరావు, పాలకోడేరు ఎస్సై హరిబాబు, కాళ్ళ ఎస్సై నాళం శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. ఇటు బాధితులతో, పంతొట్టి నివాసవాసులతో మాట్లాడి సమస్యను ప్రస్తుతానికి పరిష్కరించారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. రహదారిపై మృతదేహం పెట్టి రాస్తారోకో చేయడం సరికాదని పంతొట్టి వాసులతో మాట్లాడి ప్రస్తుతానికి మృతదేహాన్ని అధికారులు ఖననం చేయించారు. సోమవారం గ్రామనాయకులు, అధికారులతో కూర్చుని మాట్లాడుకుని శ్మశాన వాటిక సమస్య పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేస్తామని అధికారులు తెలిపారు.

భర్తను రప్పించండి..



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెంబరు 14: జీవనోపాధి కోసం బెహరైన్ దేశం వెళ్లిన తన భర్త రాజేష్ అక్కడ జైల్లో మగ్గుతున్నాడని మన దేశానికి అయన్ను రప్పించాలని తూర్పు గోదావరి జిల్లా పెద్దపట్నం లంకకు చెందిన ప్రసన్న శనివారం కైండ్‌నెస్ సొసైటీ అధ్యక్షుడు గట్టిం మాణిక్యాలరావుకు శనివారం వినతిపత్రం అందించారు. జీవనోపాధి కోసం వెళ్లిన రాజేష్ అక్కడే ఇరుక్కుపోవడంతో ఇక్కడ పిల్లలతో ఇబ్బంది పడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.

క్రైం కార్నర్

ఆన్‌లైన్‌లో తస్కరించిన సొమ్ముల రికవరీ

ఏలూరు క్రైం, సెప్టెంబర్ 14 : సైబర్ నేరగాళ్ళు ఆన్‌లైన్ ద్వారా తస్కరించిన సొమ్ములను తిరిగి రికవరీ చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరగాళ్లు ఎదుటివారి ఆశను ఆసరా చేసుకుని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని మక్కువ కలిగిన యువతను ఆకర్షించే విధంగా వివిధ సోషల్ మీడియా మాధ్యమాల్లో ప్రకటనల రూపంలో పెడుతూ ఆకర్షిస్తున్నారు. వాటిని నమ్మి ఆన్‌లైన్ ద్వారా సొమ్ములు చెల్లించిన వారు మోసపోయామని లబోదిబో మంటూ సైబర్ సెల్ క్రైమ్ 1930కు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ విధంగా జిల్లాలో ఫిర్యాదులు చేసిన వాటిలో రెండు ఫిర్యాదులకు సంబంధించిన రెండు లక్షల రూపాయలను సైబర్ సెల్ పోలీసులు రికవరీ చేశారు. జంగారెడ్డిగూడానికి చెందిన ఒక మహిళ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ఆన్‌లైన్ ఇన్వెస్టిమెంట్ అనే ప్రకటన చూసి తనకు ఎక్కువ వడ్డీ వస్తుందని ఆశపడి 90 వేల రూపాయలు చెల్లించింది. ఆతరువాత మోసపోయానని 1930కు ఫిర్యాదు చేసింది. దీంతో ఏలూరు జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అదే విధంగా ఏలూరు త్రి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి కూడా లక్ష పది వేల రూపాయలు పోగొట్టుకున్నాడు. అతను కూడా సైబర్ క్రైమ్ 1930కు ఫిర్యాదు చేశారు. ఈరెండు ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ కెపిఎస్ కిషోర్ ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా సైబర్ సెల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మధు వెంకట రాజా వారి సిబ్బంది దర్యాప్తు చేసి మొత్తం రెండు లక్షల రూపాయలను తిరిగి రికవరీ చేశారు.

పట్టపగలే చోరీ



వేలిముద్రలు పరిశీలిస్తున్న క్లూస్ టీమ్ అధికారులు

ముగల్తూరు,సెప్టెంబరు 14: రామన్నపాలెం పంచాయతీ పరిధిలో అంగన్ వాడీ వర్కర్ కడలి వెంకట లక్ష్మీ ఇంటిలో ఎవ్వరూ లేని సమయంలో శనివారం పట్టపగలు దొంగలు దోపి డి చేసినట్లు తెలిసింది. ఇంటిలో 8 కాసుల బం గారు ఆభరణాలు, 30తులాలు బరువు గల వెండి వస్తువులు, రూ.40వేల నగదు దొంగలు అపహరించుకుపోయారు. ఇదే గృహంలో సీసీ కెమెరాలు ఉండట ంతో కంప్యూటర్‌కు సంబంధించి హర్డ్ డిస్కను దొంగలు దొంగిలించినట్లు తెలిసింది. ఈఘటనపై క్లూస్ టీమ్ అధికారులు ఆగృహాన్ని సందర్శించి వేలిముద్రలు సేకరించారు.

అత్యాచారం కేసులో నిందితుడి అరెస్టు

భీమవరం క్రైం, సెప్టెంబరు 14 : అత్యాచారం కేసులో నిందితుడిని శనివారం అరెస్టు చేసినట్లు డీఎస్పీ ఆర్‌జీ జయసూర్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం బలుసుమూడి ప్రాంతానికి చెందిన ఒక మహిళను ఈనెల 11వ తేదీ రాత్రి 18వ వార్డు పాలూరివారి వీధికి చెందిన చెన్నంశెట్టి మధుకుమార్ ఫోన్ చేసి ఒక కళాశాల గ్రౌండ్‌కు రప్పించుకుని ఆమెను కొట్టి అత్యాచారం చేయడంతో పాటు కులం పేరుతో దూషించినట్లుగా ఆ మహిళ టూటౌన్ పోలీసలకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు మధుకుమార్‌ను అరెస్టు చేసి కోర్టుకు తరలించడంతో అక్కడ న్యాయమూర్తి 15 రోజులు పాటు రిమాండ్ విధించినట్లు డీఎస్పీ తెలిపారు.

గర్భిణి అనుమానాస్పద మృతి



రావూరి దేవి (ఫైల్‌ఫోటో)

పాలకొల్లు రూరల్, సెప్టెంబరు 14 : భగ్గేశ్వరం గ్రామానికి చెందిన రావూరి దేవి (25) అనుమానాస్పద స్థితిలో మరణించినట్లు పట్టణ ఎస్ఐ బి.శ్రీనివాస్ తెలిపారు. మృతురాలి తండ్రి ఇళ్ళ వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. భగ్గేశ్వరం గ్రామానికి చెందిన రావూరి జనార్దనరావు 9 నెలల క్రితం ఇళ్ళ దేవిని వివాహం చేసుకున్నాడని, ప్రస్తుతం దేవి ఆరు నెలల గర్భిణీ. ఈనేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం భార్య భర్తలు తగవు పడ్డారు. అనంతరం భర్త బయటకు వెళ్ళిపోయాడని ఎస్ఐ తెలిపారు. అనంతరం దేవి తలుపులు వేసుకుని గడియ పెట్టుకుని ఉరి వేసుకుందని తెలిపారు. వీరిది కులాంతర వివాహం కావడంతో పాటు జనార్దన్‌కు గతంలో వివాహం జరిగి విడాకులు తీసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు. ఈనేపథ్యంలో మృతురాలి తండ్రి వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతురాలి భర్త జనార్దనరావు, మామ పరదేశి, అత్త చంద్రాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

అదనపు కట్నం వేధింపులపై కేసు

జంగారెడ్డిగూడెం,సెప్టెంబరు 14: అదనపు కట్నం కోసం భర్తతో పాటు మరికొందరు వేధిస్తున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్.కె.జబీర్ తెలిపారు. మండలంలోని ఏ.పోలవరం గ్రామానికి చెందిన కోయ సాయిలక్ష్మికి గౌతమ్ చక్రవర్తితో 2018లో వివాహం అయ్యిందన్నారు. వివాహ సమయంలో సాయిలక్ష్మి కుటుంబ సభ్యులు కట్నం ఇచ్చారన్నారు. అయినా కూడా మరో రూ.ఐదు లక్షలు అదనపు కట్నం తీసుకురావాలంటూ భర్త గౌతమ్ చక్రవర్తితో పాటు మరో ఇద్దరు మహిళలు వేధిస్తున్నారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

డ్రైవర్‌పై కేసు నమోదు

జంగారెడ్డిగూడెం, సెప్టెంబరు 14: వ్యాన్‌ను నిర్లక్ష్యంగా నడిపి పలువురికి గాయాలకు కారణమైన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్.కె.జబీర్ తెలిపారు. కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం, కందులపాలెం గ్రామానికి చెందిన పిల్లి దుర్గా భవాని తన భర్త, పిల్లలతో హైదరాబాదులోని ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తూ జీవిస్తున్నారు. దుర్గా భవాని తన చిన్న కుమారుడితో కలిసి ఈ నెల 11న తన స్వగ్రామం కందులపాలెం వచ్చారు. తిరిగి 12 వ తేదీన హైదరాబాదుకు తన మరిదికి చెందిన కొబ్బరికాయల వ్యానులో బయలుదేరారు. క్యాబిన్ లోపల దుర్గా భవాని, ఆమె చిన్న కుమారుడు కూర్చోగా వ్యాను వెనుక భాగంలో దుర్గా భవాని తండ్రి, బావ కూర్చున్నారు. తన మరిది వ్యాను డ్రైవింగ్ చేస్తున్నాడు.అర్ధరాత్రి ఒంటిగంటకు వ్యాను జంగారెడ్డిగూడెం మండలం వేగవరం చేరుకునే సరికి వ్యాను ఆగివున్న వాహనాన్ని వెనుక భాగంలో ఢీకొట్టాడు. ఈ ఘటనలో వ్యాన్‌లో ఉన్న వారికి గాయాలయ్యాయి. డ్రైవరుపై కేసు నమోదు చేశామని తెలిపారు.

మహిళకు మత్తు మందు ఇచ్చి చోరీ

తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెంబరు 14: సినీ ఫక్కీలో ఇంట్లోకి మంచినీళ్లు కావాలని ప్రవేశించిన యువకుడు ఆ ఇంటిలో మహిళకు మత్తు చల్లి ఇంట్లోని నగదు, బంగారం అపహరించిన ఘటన మాధవరంలో శనివారం రాత్రి చోటుచేసుకున్నది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మాధవరంకు చెందిన గోపిశెట్టి శ్రీలక్ష్మి ఇంటికి సాయంత్రం సమయంలో ఓ వ్యక్తి మంచినీళ్లు కావాలంటూ వచ్చాడు. అతనికి మంచినీళ్లు తెచ్చే క్రమంలో ఆ వ్యక్తి మహిళకు మత్తుస్ప్రే చేసి ఆ మహిళను పక్కన కుర్చిబెట్టి ఇంట్లోని బంగారం, నగదు అపహరించుకుపోయాడు. కొంత సమయం తరువాత స్పృహ వచ్చి చూసేసరికి ఇంటిలోని పదికాసుల బంగారం, రూ.5లక్షల నగదు చోరీ చేసినట్టు గుర్తించారు. ఈ మేరకు శ్రీలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్టు ఎస్సై ప్రసాద్ తెలిపారు. ఏలూరు నుంచి క్లూస్‌టీం సంఘటనా స్థలం వద్ద వేలిముద్రలు సేకరించారు.



చర్చా గోష్ఠిలో మాట్లాడుతున్న డీవీవీఎస్ వర్మ

సంపద పునఃపంపిణీతోనే సంక్షేమ రాజ్యం

తణుకు, సెప్టెంబరు 14 : సంపద పునఃపంపిణీతోనే సంక్షేమ రాజ్యం సాధ్యపడుతుందని దారిదీపం సంపాదకులు డీవీవీఎస్ వర్మ అన్నారు. శనివారం తణుకు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సురాజ్య భవనంలో అసమాన భారతంపై చర్చాగోష్ఠి నిర్వహించారు. చర్చాగోష్ఠి సమన్వయకర్త వర్మ మాట్లాడుతూ ఆక్స్‌ఫామ్ నివేదికల ప్రకారం దేశంలో పది శాతంగా ఉన్న బిలియనీర్లు, కార్పొరేట్లు, కుబేరులు దగ్గర మొత్తం దేశ సంపదలో 77శాతం పోగుపడ్డ తీరును ప్రస్తావించారు. ఈ పదేళ్లలో ప్రధాని మోదీ పాలనలో 35 శాతంగా ఉన్న కార్పొరేట్ పన్నును అంచెలంచెలుగా 22 శాతానికి తగ్గించారన్నారు. వారికే దాదాపు రూ.20 లక్షల కోట్లు అప్పులను రద్దు చేశారని చెప్పారు. గతంలో పది శాతంగా ఉన్న వారసత్వ పన్నును పూర్తిగా తొలగించారన్నారు. మరోపక్క జీఎస్టీని నిత్యావసరాలన్నిటికి విస్తరించి ధరల భారాన్ని ప్రజల మీద మోపారని ప్రత్యక్ష పన్నుల కంటే పరోక్ష పన్నులను పేదలు, సామాన్యులు నుంచి దండుకోవడాన్ని విమర్శించారు. పది శాతం కుబేరులు దగ్గ పోగుబడ్డ సంపదకు కునారిల్లుతున్న 75శాతం ప్రజల జీవన స్థితికి మధ్య ఉన్న అగాధమే ప్రధాన సమస్య అయ్యిందని, పోగుపడ్డ సంపద పునఃపంపిణీ నినాదంతో ప్రచారం జరగాలని అభిప్రాయపడ్డారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి పలువురు నివాళర్పించారు. ఒంగోలు సైంటిఫిక్ సోషలిస్టు స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎం.వెంకయ్య వివిధ పార్టీల నాయకులు కోనాల భీమారావు, బొద్దాని నాగరాజు, అప్పలస్వామి, పీవీప్రతాప్, గార రంగారావు, కడలి రామారావు, పేరూరి మురళీకుమార్, అంబేద్కర్, సంకు మనోరమ, వెంకటేశ్వరరావు, కౌరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చలింగపాలెం ఎంపీడీవో సస్పెన్షన్

గతంలో ద్వారకా తిరుమలలో పనిచేసిన ఆశీర్వాదం

ద్వారకాతిరుమల, సెప్టెంబరు 14 : ద్వారకా తిరుమల పంచాయతీలో 2 కోట్ల రూపాయలు పైబడి జరిగిన అవినీతిపై ఇప్పటికే కార్యదర్శి లంకలపల్లి వెంకటేశ్వరరావును సస్పెండ్ చేసిన అధికారులు తాజాగా పూర్వపు ఎంపీడీవో ఎస్.ఆశీర్వాదంను సస్పెండ్ చేశారు. ఈ మేరకు పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ సస్పెండ్ చేసినట్లు జడ్పీ సీఈవో కెఎస్ఎస్ సుబ్బారావు తెలిపారు. పంచాయతీలో జరిగిన అవినీతిలో గతంలో ఇక్కడ ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్‌గా పనిచేసి, ప్రసుతం లింగపాలెం మండలంలో ఎంపీడీవోగా పనిచేస్తున్న ఎస్ ఆశీర్వాదం ఇక్కడ చేసిన రూ.18,73,538 నిధుల దుర్వినియోగం అభియోగంపై ఈ వేటు పడినట్లు తెలుస్తోంది. అదేవిదంగా సర్పంచ్ కుంటం స్వర్ణలత రూ.53,57,376 నిధుల దుర్వినియోగంపై రికవరీ చేయాలని, అలాగే చెక్‌పవర్ ఎందుకు రద్దు చేయకూడదని ఇప్పటికే షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు అధికారులు చెప్పారు.

పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయండి : మంత్రి


ఆగిరిపల్లి, సెప్టెంబరు 14: ప్రతి మండలంలోనూ పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. ఆగిరిపల్లి మండలం సీతారాం పురంలో శనివారం గొర్రెలు, మేకల పెంపకందారులకు మంత్రి దాణాను అందజేసి మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు, పశువులకు వ్యాక్సినేషన్ అందించాలన్నారు.


ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు














ఎన్టీఏ సభ్యత్వ నమోదును ప్రారంభించిన ఎమ్మెల్యే


సంఘ సభ్యత్వ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 14 : టీడీపీ అనుబంధ ఉపాధ్యాయ సంఘం నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్టీఏ) ఏలూరు జిల్లా శాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం స్థానిక ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు. సంఘ సభ్యత్వ పుస్తకాలను ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు సమస్యగా తయారైన జీవో 117 ఉత్తర్వుల రద్దు, ఇటీవల ముగిసిన సర్‌ప్లస్ టీచర్ల వర్క్ అడ్జస్ట్‌మెంట్‌లో పలువురు ఉపాధ్యాయులను సుదూర ప్రాంత పాఠశాలలకు బదిలీ కావడం, మున్సిపల్ సర్‌ప్లస్ టీచర్లను అదే యాజమాన్య పాఠశాలల్లో సర్దుబాటు చేసే విషయంలో న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. వీటిపై సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడతానన్నారు. సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు రూజ్‌వెల్ట్, సంఘ జిల్లా నాయకులు వెంకటరమణా రావు, మురళి, రాము, రామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి


చింతలపూడి మండలం వెలమపేటలో ముత్యాలమ్మకు పూజలు చేస్తున్న ఎంపీ

లింగపాలెం, సెప్టెంబరు 14: ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ యాదవ్ అన్నారు. ధర్మాజీగూడెంలోని శ్రీకోదండరామాలయంలో ఏర్పాటు చేసిన వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాభివృద్ధికి సహాయ, సహకారాలు అందిస్తానని ఎంపీ అన్నారు. అనంతరం మండలంలోని సమస్యల పై ఆయన కూటమి నాయకులతో చర్చించారు. గారపాటి బుజ్జియ్య, వేంపాటి ప్రసాద్, రాయంకుల చక్రధర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు పూజలు

చింతలపూడి : ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ వెలమపేటలోని ముత్యాలమ్మ ఆలయంలో శనివారం అమ్మవారి దర్శనం చేసుకుని పూజలు జరిపారు. టీడీపీ నాయకులు, మాజీ జడ్పీటీసీ రాధారాణి, కె.రాజారెడ్డి, ధర్మరాజు, ఏ.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పని చేయండి


ఎమ్మెల్యే ప్రభాకర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సీఐ వెంకటేశ్వరరావు

పెదవేగి, సెప్టెంబరు 14 : శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల సంరక్షణే ధ్యేయంగా బాధ్యతగా పనిచేయాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి సర్కిల్ ఇనస్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరరావు దుగ్గిరాలలో ఎమ్మెల్యే ప్రభాకర్‌ను శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి అధికారి పనిచేయాలన్నారు. పార్టీ నాయకులు బొప్పన సుధాకర్, తాతా సత్యనారాయణ, మాగంటి నారాయణప్రసాద్, లావేటి శ్రీనివాసరావు, నంబూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో రోడ్లకు ప్రాధాన్యం


రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టిన మాజీ ఏఎంసీ చైర్మన్ ముత్తారెడ్డి

చింతలపూడి, సెప్టెంబరు 14: కూటమి ప్రభుత్వంలో రోడ్లకు ప్రాధాన్యత ఇస్తోందని, మాజీ ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి అన్నారు. బోయగూడెం, సీతానగరం రోడ్డుకు రూ.20 కోట్లు మంజూరు కాగా ఆ పనులను శనివారం బోయగూడెం వద్ద ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యాక, ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులు కూడా నడిపిస్తామన్నారు. కూటమి నాయకులు సూరానేని గోపి, ఎం.వెంకటరామయ్య, కె.రాజారెడ్డి, సిహెచ్ ధర్మరాజు, పక్కాల వెంకటేశ్వరరావు, గుత్తా వెంకటేశ్వరరావు, చీదరాల మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

వరదల్లో మీ సేవలు ప్రశంసనీయం : ఎస్పీ కిశోర్


ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ స్పెషల్ పార్టీ బృందాలను అభినందిస్తున్న ఎస్పీ కిశోర్

ఏలూరు క్రైం, సెప్టెంబర్ 14 : వరద సమయంలో తమ ప్రాణాలను లెక్క చేయకుండా ప్రజల ప్రాణాలను కాపాడి పోలీసు ప్రతిష్ఠ పెంచారని జిల్లా ఎస్పీ కేపీఎస్ కిశోర్ అన్నారు. ఏలూరు అమీనాపేటలో ఉన్న సురేష్‌చంద్ర బహుగుణ పోలీస్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ స్పెషల్ పార్టీ బృందాలను అభినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ శాఖ చేసిన సేవలు రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు వచ్చాయని అన్నారు. ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి మాట్లాడుతూ సిబ్బంది చేసిన సేవలను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అభినందించారని కలెక్టర్ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం సిబ్బందికి ఎస్పీ, ఇతర అధికారులు స్వయంగా భోజనం వడ్డించారు. ఏఆర్ అదనపు ఎస్పీ ఎన్ఎస్ఎస్ శేఖర్, ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇనస్పెక్టర్ మల్లేశ్వరరావు, ఏఆర్ఆర్ఐ పవన్‌కుమార్, టూ టౌన్, త్రీ టౌన్, పెదవేగి సీఐలు వైవీ రమణ, కోటేశ్వరరావు, నబీ పలువురు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు


ఏలూరులో జరుగుతున్న ఉపాధ్యాయుల ఆటల పోటీలు

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 14 : యూటీఎఫ్ 50వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక ఇండోర్ స్టేడియంలో ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. పరుగు పోటీ, వాకింగ్, షాట్‌పుట్, జావలెన్ త్రో, స్లో సైక్లింగ్, వాలీబాల్, త్రోబాల్, తదితర విభాగాల్లో మండల, డివిజన్ స్థాయిలో ఇప్పటికే నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన టీచర్లు జిల్లా స్థాయి పోటీలకు హాజరయ్యారు. జిల్లా పోటీల్లో విజేతలుగా నిలిచినవారు అక్టోబరులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ తెలిపారు. పోటీల నిర్వహణకు వ్యాయామోపాధ్యాయుల సంఘం జిల్లా నాయకులు రమేష్, మురళి సహకరించారు. యూటీఎఫ్ నాయకులు సుభాషిణి, శ్యాంబాబు, షేక్‌ముస్తఫాఅలీ, శ్యాం బాబు, రంగ మోహన్, రాంబాబు, కమల్‌కుమార్, దేవానంద్, శ్రీదర్, ప్రసాద్, శ్రీనివాస్, మోహనరావు, బేతాళరావు తదితరులు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల క్రీడాకారుల ప్రతిభ

ద్వారకాతిరుమల : యూటీఎఫ్ స్వర్ణోత్సవాలు సందర్భంగా ఉపాధ్యాయులకు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ద్వారకాతిరుమల మండల ఉపాధ్యాయులు ప్రతిభ చూపారు. ఏలూరులో జరుగుతున్న ఈ పోటీల్లో 45 ఏళ్ల పైబడిన వారు 400 మీటర్ల నడక పోటీల్లో పంగిడిగూడెం జడ్పీ హైస్కూల్ నుంచి పైడి రాజేశ్వరమ్మ మొదటి స్థానం సాధించారు. దొరసానిపాడు ఎంపీయూపీ స్కూల్ నుంచి నంబూరి రాంబాబు జిల్లా స్థాయి నడక పోటీల్లో ద్వితీయ స్థానం సాధించారు. భీమడోలు డివిజన్ నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొన్న ద్వారకాతిరుమల క్రికెట్ టీం 38 పరుగుల తేడాతో చింతలపూడి జట్టుపై విజయం సాధించి ఫైనల్‌కు చేరకుంది. క్రీడాకారులను జిల్లా కార్యదర్శి గెడ్డం దేవానందరావు అభినందిచారు.

వరద బాధితులకు అండగా..

రూ.5 లక్షల విరాళం


రూ.5 లక్షల చెక్కును సీఎంకు అందజేస్తున్న సాయిరోహిత్

పెదపాడు, సెప్టెంబరు 14 : వరద బాధితులకు తమవంతు అండగా సీఎం సహాయనిధికి రూ. ఐదు లక్షల చెక్కును ముఖ్యమంత్రి చంద్ర బాబుకు సీఎం క్యాంపు కార్యాలయంలో అందజేసినట్లుగా పెదపాడు వట్లూరులోని రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ కె.సాయిరోహిత్ తెలిపారు. వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన కృషి చేస్తోందని ఈ సందర్భంగా సాయిరోహిత్ కొనియాడారు.

బియ్యం, దుప్పట్లు అందజేత



పెదపాడు : వడ్డిగూడెం పంచాయతీలోని రాళ్లపల్లివారి పాలెంలోని 54 కుటుంబాల వారికి ఏలూరు సెయింట్ థెరిస్సా కళాశాల, విద్యార్థుల తరపున సుపీరియర్ సిస్టర్ సునీల రాణి ఆధ్వర్యంలో బియ్యం, దుప్పట్లను శనివానం పంపిణీ చేశారు. రాళ్లపల్లివారిపాలెంలోని బాధితులకు వీటిని పంపిణీ చేశారు. హెచ్‌ఎం సిస్టర్ శాంతమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

కుక్కునూరు : వరద బాధితులకు పోలవరం యూటీఎఫ్ నాయకులు దుస్తులు, కూల్‌డ్రింక్‌లు, బిస్కెట్లు అందజేశారు. యూటీఎఫ్ నాయకులు మహాలక్ష్మి, సీఐటీయూ మండల కార్యదర్శి సాయికిరణ్, లక్ష్మయ్య, యూటీఎఫ్ నాయకులు పోసిబాబు, సీహెచ్ శివగిరి, నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కొల్లేరు బాధితులకు సాయం


కొల్లేరు వరద బాధితులకు సామగ్రిని పంపిణీ చేస్తున్న ఆర్‌సీఎం మఠపెద్దలు

ఏలూరు అర్బన్ : కొల్లేరు కలకుర్రు గ్రామంలో వరద ముంపులో ఇళ్ళు మునిగిన 167 మంది బాధితులకు శనివారం ఆర్‌సీఎం జాలిపూడి డయాసిస్ మత పెద్దలు రెవరెండ్ ఫాదర్ ఆంథోని రాజు నేతృత్వంలో రూ.1.15 లక్షలు విలువచేసే దుప్పట్లు, బియ్యం పంపిణీ చేసినట్టు సంస్థ ప్రతినిధి తోట ఎడ్వర్డ్ ఒక ప్రకటనలో తెలిపారు. సిస్టర్ డోనా, సిస్టర్ కరుణ, సీహెచ్.అగస్టీన్, తదితరులు పాల్గొన్నారు.

రూ.25 వేల విలువ గల నిత్యావసరాలు..


విజయవాడలో నిత్యావసర వస్తువులు అందించిన సభ్యులు

చింతలపూడి : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల కోసం సేకరించిన రూ.25 వేలు విలువ కలిగిన నిత్యావసరాలు, దుస్తులు, బియ్యం, విజయవాడలోని సింగ్ నగర్ లోని వాంబే కాలనీ వాసులకు జి.శివాజీ, మరికొందరు సభ్యులు వెళ్లి అందజేశారు.

చింతలపూడి మారుతీ నగర్‌కాలనీకి చెందిన టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో రూ.51 వేలు నగదును పోతుల శ్రీను, కంభం రమేష్, షేక్ బాబామియా, ఉర్లగూడెం సర్పంచ్ కె.యువరాజు రూ.50 వేలు, చింతలపూడి మాజీ సర్పంచ్ చిట్లూరి ధర్మరాజు రూ.25 వేలు ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌కు అందచేశారు.

విద్యుత్ షాక్‌తో ఎవరూ మృతి చెందకూడదు

ఎమ్మెల్యే రోషన్‌కుమార్


బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రోషన్‌కుమార్

జంగారెడ్డిగూడెం, సెప్టెంబరు 14 : విద్యుత్ షాక్‌తో మృతి చెందారన్న వార్త నియోజకవర్గంలో ఇకమీదట వినిపించకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆ శాఖ అధికారులకు చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆదేశించారు. ఈ నెల 12న విద్యుత్ షాక్‌తో మృతి చెందిన నిమ్మలగూడెం టీడీపీ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు కంకిపాటి నాగరాజు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రోషన్ కుమార్ శనివారం పరామర్శించారు. నాగరాజు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మృతుడు నాగరాజు కుమారుడు జ్యోతిరాదిత్యకు విద్యుత్ షాక్‌తో రెండు చేతులు ఇన్‌ఫెక్షన్‌కు గురి కాగా మెరుగైన వైద్యం చేయించుకోవాలని రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. విద్యుత్ శాఖ నుంచి వచ్చే ఇన్సూరెన్సు నగదు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. జ్యోతిరాదిత్యకు విద్యుత్ శాఖలో ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. టీడీపీ మండల కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, సీనియర్ నాయకుడు ఎం.లక్ష్మణరావు, నరేష్‌క కుమార్, తదితరులు పాల్గొన్నారు.

● జంగారెడ్డిగూడెం : నిమ్మలగూడెంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్‌ను జంగారెడ్డిగూడెం సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వి.కృష్ణబాబు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

తాడిచర్లలో బస్ షెల్టర్ ప్రారంభం

కామవరపుకోట : తాడిచర్ల సర్పంచ్ పసుమర్తి పార్థసారథిబాబు ఆధ్వర్యంలో నిర్మించిన బస్ షెల్టర్‌ను, సీనియర్ నాయకులు దివంగత మటపర్తి రామారావు విగ్రహాలను ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు, సొసైటీ మాజీ అధ్యక్షులు ఘంటా సత్యంబాబు, సర్పంచ్‌లు గూడపాటి కేశవరావు, గోరింక దాసు, వేముల నాగేశ్వరరావు, మాజీ జడ్పీటిసి ఘంటా సుధీర్‌బాబులతోపాటు టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏచూరి దేశం గర్వించదగ్గ మేథావి


సంతాప సభలో మాట్లాడుతున్న రవి

బుట్టాయగూడెం, సెప్టెంబరు 14 : గ్రామంలో కారం భాస్కర్ అధ్యక్ష తన సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన నర్సాపురం మాజీ ఎమ్మెల్యే ఆర్.సత్యనారాయణ(ఆర్ఎస్) సంతాప సభ శనివారం జరగ్గా జిల్లా కార్యదర్శి ఎ.రవి, ఎ.ఫ్రాన్సిస్, పి.నాగేశ్వరావు, యు.వెంకటేష్ పాల్గొన్నారు.

పామాయిల్ కార్మికుల నివాళి

చింతలపూడి : సీతానగరం, గోద్రెజ్ ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ వద్ద కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి మృతికి నివాళులర్పిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూనియన్ నాయకులు బాలకృష్ణ, కార్మిక నాయకుడు బి.నాగరాజు, నత్తావెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక పక్షపాతి ఏచూరి

కుక్కునూరు : సీతారామ్ ఏచూరి మృతికి దాచారంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సంతాప సభ ఏర్పాటు చేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి సాయికిరణ్, వెంకటేశ్వర్లు, రమాదేవి, కృపాజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

అన్న సమారాధన

పోలవరం, సెప్టెంబరు 14 : మండలంలో గణపతి నవరాత్రుల సందర్భంగా శనివారం జగన్నాథపేట, పెదరామాలయం వినాయకుని ఆలయాల వద్ద భారీ అన్నదానం నిర్వహించారు.

అశోక్ శ్రీనివాస్‌కు కన్నీటి వీడ్కోలు



కామవరపుకోట, సెప్టెంబరు 14 : కేఎస్‌రామవరంకి చెందిన చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్ అంత్యక్రియలను శనివారం కేఎస్ రామవరం-కళ్ళచెరువు గ్రామాల పరిధిలో నిర్వహించారు. అశోక్ శ్రీనివాస్ కుమారుడు లేకపోవడంతో సోదరుని కుమారుడు వివేక్ అంత్యక్రియలు నిర్వహించారు. సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ, అశోక్ శ్రీనివాస్ బావ కేవీపీ రామచంద్రరావు, రాష్ట్ర నాయకులు పిల్లి సుభాష్‌చంద్రబోస్, దూలం నాగేశ్వరరావు, రఘువీరారెడ్డి, నియోజకవర్గ నాయకులు కంభం విజయరాజు, సర్పంచ్‌లు, సొసైటీ అధ్యక్షుడు వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

● జంగారెడ్డిగూడెం : మేడవరపు అశోక్ అకాల మరణానికి చింతిస్తూ సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, మండల కార్యదర్శి జీవరత్నం సీపీఎం కార్యాలయంలో సంతాపం తెలిపారు. మండల కమిటీ సభ్యులు జి.సూర్యకిరణ్, ఎ.ప్రభాకర్, పి.చంటి పాల్గొన్నారు.

● టి.నరసాపురం : మేడవరపు అశోక్ శ్రీనివాస్ మృతికి పలువురు కవులు, కళాకారులు, అభ్యుదయవాదులు సంతాపం ప్రకటించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి ఏలూరు జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ టీవీఎస్ రాజు శనివారం తెలిపారు. అశోక్ శ్రీనివాస్ కళలను కళాకారులను అభిమానించే వారన్నారు. ఆంధ్రప్రదేశ్ జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు ఎల్ఆర్ కృష్ణబాబు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజానాట్య మండలి గౌరవ అధ్యక్షులు సీనియర్ బుర్రకథ కళాకారుడు సబ్బి కనకారావు శ్రీనివాస్ సేవలను కొనియాడారు. ప్రముఖ బుర్రకథ కళాకారులు వి.సత్యనారాయణ, సహాయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వి.మధు, సీనియర్ రంగస్థలం కళాకారులు టి.రమేష్‌బాబు, టి.లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, ప్రముఖ కోలాట కళాకారిణిలు బి.పద్మావతి, ఎస్.జగదీశ్వరి, ప్రజానాట్య మండలి గాయకుడు కె.ఏసుపాదం, కె.బుచ్చిబాబు సంతాపం తెలిపారు.

సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి



ఏలూరు సదస్సులో మాట్లాడుతున్న జడ్జి రత్న ప్రసాద్

ఏలూరు క్రైం, సెప్టెంబర్ 14 : సామరస్య వాతావరణంలో సమస్యలను పరిష్కరించుకుని మానసిక ప్రశాంతతో జీవించడానికి జాతీయ లోక్‌అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నప్రసాద్ అన్నారు. ఏలూరు జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయసేవా సదన్‌లో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. జడ్జి రత్నప్రసాద్, ఇతర న్యాయమూర్తులు, జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. జడ్జి రత్నప్రసాద్ మాట్లాడుతూ అనుకోని పరిస్థితుల ప్రభావం వల్ల కోర్టు కేసుల నుంచి విముక్తి పొందడానికి జాతీయ లోక్‌అదాలత్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి ఐ.శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ లోక్‌అదాలత్ ద్వారా కేసుల నుంచి విముక్తి పొందాలన్నారు. అడిషనల్ సివిల్ జడ్జి కేకేవీ బుల్లికృష్ణ మాట్లాడుతూ కేసుల రాజీ పరిష్కారంలో రాష్ట్రంలోనే జిల్లా ఐదో స్థానంలో నిలిచిందన్నారు. ఏలూరు బార్ అధ్యక్షుడు కోనే సీతారామ్, ప్రభుత్వ న్యాయవాది బీజే రెడ్డి, న్యాయమూర్తులు వాసుదేవ్, ఎండి అబుతాలిప్ పర్వీజ్ షేక్, మహిళా పోలీస్ స్టేషన్, డీసీఆర్బీసీఐ ఎం.సుబ్బారావు, బ్యాంకు, ఇన్సూరెన్సు అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్ 25 కేసుల పరిష్కారం

భీమడోలు, సెప్టెంబర్ 14 : భీమడోలు సివిల్ కోర్టు ఆవరణలో శనివారం జాతీయ మెగా లోక్‌అదాలత్ జరిగింది. కోర్టు ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఇన్‌చార్జి బండి రచన ఆధ్వర్యంలో లోక్‌అదాలత్ సభ్యులు పాలి గంగరాజు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గంగాధర్, పోలీసు అధికారుల సమన్వయంతో భీమడోలు సర్కిల్ పరిధిలోని 25 కేసులను రాజీమార్గంలో పరిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, కోశాధికారి ఇంజేటి విజయ్ అచ్యుతం, శిరిగినీడి గోపి, ప్రత్తిపాటి బాలాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో 116 కేసులు పరిష్కారం

చింతలపూడి :స్థానిక జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయలోక్‌అదాలత్‌లో 116 కేసులు పరిష్కారమైనట్లు కోర్టువర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో జూనియర్ సివిల్‌జడ్జి సి.మధుబాబు మాట్లాడుతూ లోక్‌అదాలత్ ద్వారా సత్వరన్యాయం, సమయం, డబ్బు ఆదా అవుతుందని, రాజీపడదగ్గ కేసులు పరిష్కరించుకుని లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎక్సైజ్ శాఖకు పూర్వ వైభవం తీసుకొస్తాం

సీఎం, ఎక్సైజ్ మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం


ఏలూరులో పాలాభిషేకం చేస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

ఏలూరు క్రైం, సెప్టెంబర్ 14 : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో సిబ్బందిని విభజించి 2020 మేలో ఎస్ఈబీగా గత ప్రభుత్వం చీల్చి వేసిందని దీని వల్ల సిబ్బంది ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఏలూరులోని ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది అన్నారు. ఎస్ఈబీ (స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో)ని ప్రభుత్వం రద్దు చేస్తూ తిరిగి మాతృ సంస్థలో సిబ్బందిని కలిపివేశారు. దీంతో ఎస్ఈబీ నుంచి తిరిగి మాతృసంస్థకు వస్తున్న అందరు ఏలూరు శ్రీరామ్‌నగర్ 5వ రోడ్డులో ఉన్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు , మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

● భీమడోలు : ఎస్ఈబీలను ఒకటిగా చేసి మాతృ శాఖలోకి తీసుకువచ్చినందుకు ప్రభుత్వానికి ఎక్సైజ్ సీఐ గిరిజాకుమారి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఫ్లెక్సీలకు భీమడోలు ఎక్సైజ్ శాఖ అధికారులు స్థానిక కార్యాలయంలో పాలాభిషేకం చేశారు.

● చింతలపూడి : స్థానిక ఎక్సైజ్ కార్యాలయం వద్ద సీఎం చంద్రబాబు, మంత్రి కొల్లురవీంద్ర చిత్రపటాలకు ఎక్సైజ్ సిబ్బంది పాలాభిషేకం చేశారు. ఎస్సై లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : ఎక్సైజ్ శాఖకు పూర్వ వైభవం తీసుకొస్తామని జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ సీఐ వై.పట్టాభి చౌదరి అన్నారు. స్థానిక కార్యాలయంలో సీఎం చంద్రబాబు, మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు. సిబ్బంది స్వీట్లు పంచుకున్నారు. ఎక్సైజ్ స్టేషన్ ఎస్సై సిహెచ్.రాజేష్, సిబ్బంది వెంకన్న బాబు, రవి, గంగాధర్, శ్రీహరి, బాలాజీ పాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం : సుమన్



పెదపాడు, సెప్టెంబరు 14 : ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరమని ప్రముఖ సినీ నటుడు సుమన్ అన్నారు. వట్లూరులోని సర్ సీఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఇండోర్ జిమ్నాజియం లో నేషనల్ షొటోకం కరాటే ఛాంపియన్ షిప్ బడేటి కప్పు పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. నటుడు సుమన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించారు. సుమన్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థినిలకు కరాటే శిక్షణ ఎంతో అవసరమని తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సూచించారు. మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణను ఇస్తున్న ఇబ్రహీంబేక్, డీఎల్ నారాయణలను ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జి అభినందించారు. బీజేపీ నాయకులు జి.చౌదరి, జనసేన నాయకులు రెడ్డి అప్పలనాయుడు పాల్గొన్నారు.

జంక్ ఫుడ్‌తో ఎముకలు గుల్లబారుతున్నాయి


రోగిని పరీక్షిస్తున్న డాక్టర్ శ్రీకృష్ణ

ఏలూరు రూరల్, సెప్టెంబరు 14:ప్రజల జీవన విధానం, జంక్ ఫుడ్స్ ఎక్కువగా తినటం వల్ల చిన్న వయస్సులోనే ఎముకలు గుల్లబారి పోతున్నాయని, మోకాళ్ళ నొప్పులతో బాధలు పడుతున్నారని, ప్రముఖ ఆర్థో వైద్యులు కృష్ణ అన్నారు. శ్రీకృష్ణ ఆస్పత్రిలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పలువురు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తూ ఉచితంగా ఖరీదైన బోన్ డెన్సిటీ పరీక్షలు చేస్తున్నామన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన

ఏలూరు టూ టౌన్, సెప్టెంబరు 14: ఏలూరు హేలాపూరి రూరల్, ఏలూరు దుర్గాతేజ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆఫీసర్స్ క్లబ్‌లో శనివారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ మాట్లాడుతూ పేదలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. లయన్స్ జిల్లా గవర్నర్ కాకరాల వేణుబాబు మాట్లాడుతూ క్యాన్సర్ అనేది మనకు తెలియకుండానే ప్రాణం తీస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. లయన్స్ మల్టీబుల్ కౌన్సిల్ సెక్రటరీ డాక్టర్ వీకే పంకజాక్షన్, డాక్టర్ విజయ్ మాట్లాడుతూ అత్యధికంగా ప్రజలు ఎదుర్కుంటున్న సమస్య క్యాన్సర్ వ్యాధి అని ఏటా సుమారు ఏడు లక్షల కేసులు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో ఎంవీఎస్ నాగేశ్వరరావు, కోఆర్డినేటర్ వి.రామారావు, దుర్గాతేజ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలలు గీతాపంకజ్, డాక్టర్ ఎల్ఎస్‌వీ నాగేశ్వరరావు, ఎం.కృష్ణమోహన్, విష్ణుకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఉచితంగా మందులు అందజేశారు.

కృత్రిమ అవయవాల పంపిణీ

ఏలూరు రూరల్, సెప్టెంబరు 14: దొండపాడులోని ఉమ ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ద్వారా అవసరమైన దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను శనివారం పంపిణీ చేశారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ రామ్‌కుమార్, సంస్థ కోఆర్డినేటర్ డి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

117 మందికి వైద్య సేవలు

ఏలూరు కార్పొరేషన్, సెప్టెంబరు 14 : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రామకోటి ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో ఆయుష్ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ బీవీఎం నగేష్ 117 మందికి ఆరోగ్య వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు ఇచ్చి మందులు ఉచితంగా అందచేశారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఏలూరు క్రైం, సెప్టెంబర్ 14 : అపార్టుమెంట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎంతో రక్షణ ఉంటుందని ఏలూరు సీసీఎస్ పోలీస్ స్టేషన్ సీఐ సీహెచ్‌వీ మురళీకృష్ణ అన్నారు. జిల్లా ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఆదేశాల మేరకు ఏలూరు సమీపంలోని సత్రంపాడులో ఉన్న ఏబీసీడీ అపార్టుమెంటులో శనివారం ఉదయం అక్కడ నివాసితులకు నేరాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని సీఐ మురళీకృష్ణ సూచించారు.

ఆటో నగర్ కమిటీపై అవాస్తవాలు ప్రచారం

ఏలూరు రూరల్, సెప్టెంబరు 14: కొంతమంది కుట్రపూరితంగా దురుద్దేశంగా ఆటోనగర్ అసోసియేషన్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వాటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆటోనగర్ అధ్యక్షుడు ఎ.నాగేశ్వరరావు అన్నారు. శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆటోనగర్‌లో గతంలో పదవులు కోల్పోయిన వ్యక్తుల ప్రోత్సాహంతో తన పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని దినేష్‌ను తాము గాయపర్చలేదని స్పష్టం చేశారు. పోలీస్ దర్యాప్తులో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు. కార్యదర్శి అడపా సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కె.ఈశ్వర్‌రావు, కమిటీసభ్యులు సయ్యద్ చోటే, సూర్యనారాయణ, ఉప్పులూరి హేమశంకర్,లావేటి రామాంజనేయులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

- **ఉంగుటూరు :** చేబ్రోలు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎం.సూర్య భగవాన్‌ను కైకరం సర్పంచ్ సలగాల గోపి, మాజీ సర్పంచ్, ఏలూరు జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాళ్ళ సుజీవరావు, మాజీ ఉప సర్పంచ్ యెగ్గిన పెదబాబు, జిల్లా బీసీ సెల్ నాయకులు శిరుత్తుల కృష్ణ మోహన్, బుజ్జిబాబు, ప్రసాద్ అభినందించారు.
- **టి.నరసాపురం :** విద్యార్థులు హిందీ భాషపై పట్టు సాధించాలని బండివారిగూడెం ఎంపీయూపీ పాఠశాల హెచ్‌ఎం డి.బాజా అన్నారు పాఠశాలలో శనివారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.
- **ఏలూరు కార్పొరేషన్ :** సత్రంపాడులోని ఇండస్ట్రియల్ ఏరియాలో గల శారదా పీఠ పాలిత అంబికాదేవి సన్నిధానంలో అక్టోబరు 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్టు అంబికా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ అంబికా ప్రసాద్, అంబికా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ వారణాసి రాఘవేంద్రశర్మ తెలిపారు. శనివారం బ్రోచర్లు, పోస్టర్లు ఆవిష్కరించారు.
- **ఏలూరు అర్బన్ :** కాకినాడకు చెందిన చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ గురుబ్రహ్మ పురస్కారానికి ఏలూరుకు చెందిన స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయుడు ఎండీ హలీమ్ ఎంపికయ్యారు. ఈ అవార్డును శనివారం కాకినాడ సూర్యకళా మందిర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో హలీమ్ అందుకున్నారు.
- పత్రికా రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు, గ్రంథాలయోద్యమ నాయకుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు 141వ జయంతిని శనివారం ఏపీ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక జింగిల్‌బెల్స్ స్కూల్లో నిర్వహించారు. గ్రంథాలయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.వెంకటేశ్వరరావు పిన్సిపాల్ విజయలక్ష్మి, సామాజిక కార్యకర్త కేబీ రావు, తదితరులు పాల్గొన్నారు.
- కేరళ సాంప్రదాయ పండుగ ఓనం వేడుకను శనివారం స్థానిక సీఆర్ఆర్ పబ్లిక్ స్కూలులో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సాయికుమారి రస్పాండెంట్ వంకినేని రఘుకుమార్, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు, బాలబాలికలు పాల్గొన్నారు.
- స్థానిక సెయింట్ థెరిస్సా మహిళా కళాశాలలో శనివారం హిందీ దినోత్సవాన్ని నిర్వహించారు. హిందీ హెచ్‌వోడీ డాక్టర్ మహాలక్ష్మి రచించిన 'రామాయణం... విభిన దృక్పథాలు' అనే పరిశోధనాత్మక వ్యాసాల గ్రంథాని ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హిందీ అధ్యాపకురాలు సుమిత్ర, ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ మరియా క్రిస్టియానా, సిస్టర్ సుశీల, అధ్యాపకులు పాల్గొన్నారు.
- **లింగపాలెం :** ఇటీవల మరణించిన బాలుర వసతి గృహ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి మఠంగూడెంనికి చెందిన సీతాకొల్లు ఆనంద్‌రావు భార్యకు ధర్మాజీగూడెం ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం బీవీఎస్ఎన్ రాజు చేతులమీదుగా ఉపాధ్యాయులు అందజేసిన ఆర్థిక సాయాన్ని అందజేశారు.
- **జంగారెడ్డిగూడెం :** టీడీపీ నాయకుడు అబ్బిన దత్తాత్రేయ, సత్యవతి దంపతులు స్వామికి రూ.60 వేల విలువ గల బంగారు నామం సమర్పించినట్లు గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం ఈఓ మానికల రాంబాబు తెలిపారు.
- **ద్వారకాతిరుమల :** చిన్నతిరుమలేశుని ఆలయానికి శనివాకం దాదాపు 20 వేల మంది వరకు భక్తులు వచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించినట్లు ఆలయ వర్గాలు భావిస్తున్నాయి. శ్రీవారి సాధారణ దర్శనానికి 3 గంటల పైబడి సమయం పట్టింది.
- **వేలేరుపాడు :** జగన్నాథపురం అంగన్వాడీ కేంద్రలో సూపర్‌వైజర్ మయూరి ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు.


ఎన్ఆర్ఐ కార్తీక్ పంపిన దుస్తులు విజయవాడలో బాధితులకు ఇస్తున్న మంత్రి సారథి, ఎమ్మెల్యే గద్దె


శోభనాద్రి చౌదరికి విరాళం అందజేస్తున్న వణుదుర్రు గ్రామస్థులు


మంత్రికి చెక్కును అందచేస్తున్న సుంకొల్లు చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ నాగరాజు తదితరులు


వరద బాధితులకు కూరగాయలు అందజేస్తున్న లోకేష్ - వినోద్ సేవా సమితి నాయకులు

చేయూత

వరద బాధితులకు పలు రూపాల్లో దాతల సాయం

నూజివీడు టౌన్, సెప్టెంబరు 14: వరద బాధితుల సహాయార్థం విదేశాల్లో స్థిరపడిన వారు సైతం ముందుకు వస్తున్నారు. బాధితులను ఆదుకోవాలని మంత్రి సారథి పిలుపు మేరకు నూజివీడు మండలం సుంకొల్లుకు చెందిన ఎన్నారై గోగినేని కార్తీక్ రూ.2.5 లక్షలు విలువ చేసే వస్త్రాలు, దుప్పట్లను అందించారు. మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌లు విజయవాడ కృష్ణలంకలోని బాధితులకు వస్త్రాలను పంపిణీ చేశారు.

భారీగా విరాళాలు

ముదినేపల్లి: విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముదినేపల్లి మండలంలోని పలువురు దాతలు తమ విరాళాలను సీఎం సహాయ నిధికి అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ పిలుపు మేరకు పెయ్యేరు పాల ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షుడు హనుమార పేర్నీడు రూ.2 లక్షలు, ఉమ్మడి కృష్ణాజిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు వర్రె హనుమాన్ ప్రసాద్ రూ. లక్ష, జనసేన నాయకులు అచ్చిశెట్టి నాగబాబు రూ.25 వేలు, బాసినశెట్టి కిషోర్ రూ.10 వేలు ఎమ్మెల్యేకి అందజేశారు. వణుదుర్రు గ్రామస్థులు పలువురు రూ.10 వేలు నగదును మండల టీడీపీ అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రికి అందజేశారు.

చైతన్య పాఠశాల విరాళం

ముసునూరు: చెక్కపల్లిలోని చైతన్య పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు వరద బాధితులకు విరాళం అందజేశారు. ప్రిన్సిపాల్ మరీదు నాగరాజు, డైరెక్టర్ కొమిరినేని నాగబాబులు రూ.50 వేల చెక్కును విజయ వాడలో మంత్రి కొలుసు పార్థసారధికి అందజేయగా వారిని మంత్రి అభినందించారు. టీడీపీ నాయకులు తల్లిబోయిన సత్యనారాయణ, కాటేపల్లి శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచ్ కాటేపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల పంపిణీ

ముదినేపల్లి / మండవల్లి: కైకలూరు నియోజకవర్గ నారా లోకేశ్ - కొడాలి వినోద్ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం మండవల్లి మండలం నందిగామలంకలోని కొల్లేరు వరద బాధితులకు కూరగాయలను పంపిణీ చేశారు. నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ కో-కన్వీనర్ కొడాలి వినోద్ ఆధ్వర్యంలో సమితి సభ్యులు, టీడీపీ నాయకులు ఆ గ్రామంలో ఇళ్ల నుంచి బయటికి రాలేని స్థితిలో ఉన్న 305 కుటుంబాలకు రూ.1.20 లక్షల విలువైన కూరగాయలను అందజేశారు. టీడీపీ నాయకులు పళ్లెం ఏడుకొండలు, సజ్జా బాబీ, జోసెఫ్ తంబి, ఘంటసాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం తరఫున నిత్యావసరాల అందజేత

కైకలూరు/మండవల్లి, సెప్టెంబరు 14: కొల్లేరు వరద ముంపుతో నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం నిత్యావసర సరుకులను అందజేసింది. శనివారం కైకలూరు దానగూడెం రోడ్డులో సుమారు 70 మంది ముంపు బాధితులకు టీడీపీ, జనసేన నేతలు 25 కేజీల బియ్యం, కందిపప్పు, పంచదార, కేజీ నూనె చొప్పున అందించారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ నిత్యం ముంపు బాధితులకు నష్టపరిహారం అందించేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో యుద్ధప్రాతిపదికన నిత్యవసర సరుకులు పంపిణీ జరుగుతోందని అన్నారు. కూటమి నాయకులు పూల రామచంద్రరావు, పోలవరపు లక్ష్మీరాణి, పైడిమర్రి రాధాకృష్ణ, సయ్యద్ బాషిద్, బాజానీ ఖాన్, రమణ తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి చేరడం ఆనందంగా ఉంది


సీఎం చంద్రబాబు, మంత్రి రవీంద్ర చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న ఎక్సైజ్ సీఐ వెంకటరమణ

నూజివీడు, సెప్టెంబరు 15: స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోను తిరిగి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖగా పునరుద్ధరించిన నేపథ్యంలో నూజివీడు ఎక్సైజ్ సీఐ వెంకటరమణ, సీఎం చంద్రబాబు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నూజివీడు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ కార్యాలయంలో శనివారం పాలాభిషేకాన్ని నిర్వహించి సీఐ మాట్లాడుతూ ఇప్పటి వరకు అక్రమ మద్యాన్ని అరికట్టే బాధ్యతలే నిర్వహించామని, ఇక నుంచి రెవెన్యూ పెంచే బాధ్యత కూడా తమపై ఉందని తెలిపారు.

పరిశ్రమలు తెస్తాం.. ఉపాధి కల్పిస్తాం

ఎంపీ మహేశ్ కుమార్

ఏలూరులో ఉద్యోగ మేళాకు భారీ స్పందన


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మహేశ్ కుమార్

ఏలూరు టూటౌన్, సెప్టెంబరు 14: ఏలూరుకు పరిశ్రమలు తీసుకొస్తామని ఉద్యోగాలు కల్పిస్తామని ఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్‌కుమార్ అన్నారు. ఏలూరు గిరిజన భవన్‌లో నిరుద్యోగ యువతకు ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఎంపీ మహేష్ జాబ్‌మేళా నిర్వహించారు. జాబ్ మేళాలో 11 లీడింగ్ కంపెనీలు పాల్గొన్నాయి. మేళాను ప్రారంభించిన ఎంపీ మహేష్‌కుమార్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కంపెనీలు స్థాపించాలంటేనే వ్యాపారవేత్తలు భయపడేవారని అన్నారు. ఇప్పుడు పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు స్థాపించడానికి రాష్ట్రానికి క్యూకడుతున్నారని అన్నారు. దీనిలో భాగంగా తాను ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ఏలూరుకు పరిశ్రమలు తీసుకొస్తానని అన్నారు. యువతకు విద్యా, ఉద్యోగం, స్వయం ఉపాధి కల్పిస్తానని అన్నారు. యువత నిరాశ చెందవద్దని అన్నారు. ఉద్యోగాలకు కొదవులేదని, ఉద్యోగాలు తాము ఇప్పిస్తామని, యువత స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. స్కిల్స్‌లేకే ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగాలు కోల్పోతున్నారని అన్నారు. అందుకే స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో కూడా యువతకు శిక్షణ ఇస్తామన్నారు. ప్రభుత్వ ప్రయోజనాలు పొందాలంటే యువత కష్టపడాలని అన్నారు. ఎవరూ కూడా పెద్దపెద్ద నగరాలకు వెళ్ళకుండానే వారు ఉన్నచోటనే ఉద్యోగాలు కల్పించడానికి కూటమి ప్రభుత్వం నడుం బిగించిందన్నారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ఒక సంస్థను ఏర్పాటు చేయడానికి పార్లమెంట్‌లో మాట్లాడతానన్నారు. జాబ్ మేళాలో వందలాది మంది నిరుద్యోగ యువత పాల్గొని తమ బయోడేటాలను ఆన్‌లైన్ చేసుకున్నారు. కొంతమందికి కొన్ని కంపెనీలు అక్కడిక్కడే ఉద్యోగాలు ఇచ్చాయి. ఉద్యోగ నియామక పత్రాలను ఎంపీ మహేష్‌కుమార్ యువతకు అందజేశారు. యాపిల్ మొబైల్, జేపీఎల్ స్పీకర్స్, జోయలుకాస్ ఇండియా, మెడ్‌ప్లస్, అపోలో ఫార్మసి, వల్లి ఎంటర్‌ప్రైజెస్ తదితర కంపెనీలు పాల్గొన్నాయి. భవిష్యత్తులో కూడా మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎంపీ మహేష్‌కుమార్ చెప్పారు. ఈ మేళాకు 1226 మంది హాజరవ్వగా వీరిలో 566 మందిని ఎంపిక చేసి నియామక పత్రాలు అందించారు. ఏలూరుకు స్కిల్ ఇన్‌క్యూబేషన్ సెంటర్ తీసుకొస్తామన్నారు. కాట్రు బాలు, మాగంటి హేమసుందర్, ఎం.చింతయ్య, నందిగం బాబి, దాసరి ఆంజనేయులు పాల్గొన్నారు.



ప్రమాదం తల్లీ..

వాహనాలపై మహిళా కూలీలు ప్రమాదకరంగా ప్రయాణిస్తూ పనులకు వెళ్లి వస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ట్రక్కు, ప్యాసింజర్ ఆటోలు, ట్రాక్టర్లు, కాంక్రీట్ మిల్లర్లపై అధిక సంఖ్యలో మహిళా కూలీలు ప్రమాదం అంచుల్లో ప్రయాణిస్తున్నారు. అధిక లోడు, అతి వేగంతో కూలీల రవాణా జరుగుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు వీటిపై దృష్టి సారించి అధిక లోడు వాహనాలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

-చాట్రాయి

పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయండి : మంత్రి

ఆగిరిపల్లి, సెప్టెంబరు 14: ప్రతి మండలంలోనూ పశు వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలని, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. ఆగిరిపల్లి మండలం సీతారాంపురంలో శనివారం గొర్రెలు, మేకల పెంపకందారులకు మంత్రి దాణాను అందజేసి మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు, పశువులకు వ్యాక్సినేషన్ అందించాలన్నారు. వరదల్లో పశువులను కోల్పోయిన వారికి నిబంధనలు అనుసరించి బీమా పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పశు సంవర్ధక శాఖాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో ముందుండాలి : కామినేని



కైకలూరు, సెప్టెంబరు 14: కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాలను సమర్థవంతంగా నిర్వహించి దేశ ప్రతిష్ఠను మరింత ఇనుమడింప జేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. శనివారం కైకలూరులో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే తన ఫోన్‌లో మిస్డ్‌కాల్ ద్వారా సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వం కోసం సభ్యత్వ ఫోన్ నంబర్‌కు ఒక మిస్డ్‌కాల్ ఇస్తే నమోదు అవుతుందన్నారు. జిల్లాలోనే సభ్యత్వ నమోదులో కైకలూరును ప్రథమస్థానంలో ఉంచాలన్నారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ వేంపాటి విష్ణురావు, మండల అధ్యక్షుడు కట్టా వీరరాఘవులు, నాయకులు బోయిడి సురేష్, గంగుల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


కైకలూరు వెలమపేటలో ప్రధాన డ్రెయిన్ పరిశీలిస్తున్న తహసీల్దార్

డ్రెయిన్లలో చెత్త తొలగింపునకు ఆదేశం

కైకలూరు, సెప్టెంబరు 14: వరద ముంపు నివారణకు చర్యలు తీసుకుంటున్నట్టు తహసీల్దార్ ఉదయ భాస్కరరావు తెలిపారు. శనివారం కైకలూరు వెలమపేటలో బీజేపీ నాయకులతో కలిసి ముంపునకు గురైన రహదారులను పరిశీలించారు. రైల్వే ట్రాక్ వద్ద నుంచి పుల్లవ డ్రైన్‌లోకి వెళ్ళే ప్రధాన డ్రెయిన్‌ను పరిశీలించి డ్రెయిన్‌కు అడ్డుగా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. బీజేపీ నాయకులు వేంపాటి విష్ణురావు, కీర్తి వెంకట రామప్రసాద్, గంగునేని వరప్రసాద్, కట్టా వీరరాఘవులు, బొల్లా శ్యామలరావు, బలే చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా.. ట్రాక్టర్ సీజ్

ముసునూరు, సెప్టెంబరు 14: వలసపల్లిలో తమ్మిలేరు నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను ముసునూరు పోలీసులు సీజ్ చేశారు. శనివారం తెల్లవారు జామున వలసపల్లికి చెందిన పామర్తి రమేష్ తన ట్రాక్టర్‌తో అనుమతులు లేకుండా తమ్మిలేరు నుంచి ఇసుకను లోడ్ చేసుకుని ముసునూరు వైపు తరలిస్తుండగా హెడ్ కానిస్టేబుల్ విజయ్‌కుమార్ పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను సీజ్‌చేసి యజమాని రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ అజయ్‌బాబు తెలిపారు. వైసీపీకి చెందిన పామర్తి రమేష్ ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగిస్తున్న నేపథ్యంలో ఇప్పటికే రెండుసార్లు పోలీసులు అతని ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేశారు.



నూజివీడులో లోక్ అదాలత్ నిర్వహిస్తున్న న్యాయాధికారి నాగశైలజ



కైకలూరు లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న న్యాయసేవాధికారిణి లక్ష్మి

లోక్ అదాలత్‌లో భారీగా కేసుల రాజీ

నూజివీడు టౌన్, సెప్టెంబరు 14: రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవడం వల్ల కోర్టు అమూల్యమైన సమయాన్ని కాపాడటంతో పాటు కక్షిదారులు వ్యయ, ప్రయాసలకు గురికాకుండా ఉంటారని 15వ అదనపు జిల్లా న్యాయాధికారి ఎ.నాగశైలజ అన్నారు. నూజివీడు కోర్టు హాల్ ప్రాంగణంలో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా 313 కేసులను పరిష్కరించగా నష్టపరిహారంగా కోటి ఎనిమిది లక్షల 23 వేల 657 రూపాయలను బాధితులకు అందించారు. సీనియర్ సివిల్ జడ్జి షేక్ పెద ఖాశిం, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి కె.హరిబాబు, రెండో అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి కె.శివపార్వతి, తదితరులు పాల్గొన్నారు.

నూజివీడులో 313, కైకలూరులో 298 కేసుల పరిష్కారం

కైకలూరు: కేసులను రాజీ చేసుకుంటే ఇరువర్గాలకు సమయం, డబ్బు ఆదా అవుతుందని కైకలూరు సీనియర్ న్యాయ సేవాధికారిణి వీవీఎస్‌వి లక్ష్మి అన్నారు. శనివారం కైకలూరు న్యాయస్థాన సముదాయంలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. 298 కేసులు రాజీ అయినట్టు తెలిపారు. న్యాయవాదులు వడ్లాని శ్రీరామచంద్రమూర్తి, పి. పవన్‌కాంత్, అడ్డగర్ల రాంబాబు. పి. ప్రసన్నకుమార్, జితేంద్ర, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.


ముసునూరులో వాలీబాల్ జట్టుతో ఉపాధ్యాయ సిబ్బంది


ఎంపికైన విద్యార్థులతో త్రివిధ ప్రిన్సిపాల్ శ్రీనివాస్

ముగిసిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు

ముసునూరు, సెప్టెంబరు 14: ముసునూరు జడ్పీ పాఠశాలలో జరిగిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు శనివారంతో ముగిసాయి. అండర్ -14, 17 విభాగాల్లో బాలబాలికలకు ఆటల పోటీలను ఫిజికల్ డైరెక్టర్లు నిర్వహించారు. బాలికల అండర్ -17 విభాగంలో వాలీబాల్ పోటీల్లో ముసునూరు గురుకుల బాలికల పాఠశాల విన్నర్‌గా, గుడిపాడు జడ్పీ పాఠశాల రన్నర్‌గాను నిలిచాయి. ఖోఖోలో విన్నర్‌గా గురుకుల బాలికల పాఠశాల, రన్నర్‌గా ముసునూరు జడ్పీ పాఠశాల, కబడ్డీలో విన్నర్‌గా గురుకుల బాలికల పాఠశాల, రన్నర్‌గా గుడిపాడు జడ్పీ పాఠశాల, చెస్‌లో విన్నర్‌గా ముసునూరు జడ్పీ పాఠశాల, రన్నర్‌గా గురుకుల బాలికల పాఠశాల, యోగాలో విన్నర్ గురుకుల బాలికల పాఠశాల, రన్నర్‌గా ముసునూరు జడ్పీ పాఠశాలలు నిలిచాయి.

అండర్-17 బాలుర విభాగంలో వాలీబాల్ పోటీల్లో విన్నర్‌గా రమణక్కపేట జడ్పీపాఠశాల, రన్నర్‌గా ముసునూరు జడ్పీ పాఠశాల, ఖోఖో విన్నర్‌గా ముసునూరు జడ్పీ పాఠశాల, రన్నర్‌గా వేల్పుచర్ల జడ్పీ పాఠశాల, కబడ్డీ విన్నర్‌గా ముసునూరు జడ్పీ పాఠశాల, రన్నర్‌గా రమణక్కపేట జడ్పీ పాఠశాల, బ్యాడ్మింటన్ విన్నర్‌గా రమణక్కపేట జడ్పీ పాఠశాల, రన్నర్‌గా వేల్పుచర్ల జడ్పీ పాఠశాల, చెస్‌లో విన్నర్‌గా ముసునూరు జడ్పీపాఠశాల, రన్నర్‌గా గుడిపాడు జడ్పీ పాఠశాల, యోగాలో విన్నర్‌గా వేల్పుచర్ల జడ్పీ పాఠశాల, రన్నర్‌గా ముసునూరు జడ్పీ పాఠశాల నిలిచాయి. అలాగే అండర్-14 విభాగంలో బాలబాలికలకు ఆటలపోటీలు నిర్వహించి విజేత జట్లను ఎంపిక చేశారు. పీడీలు అలీఖాన్, సుకుమార్, హేమ, వాకా నాగరాజు తదితరులు పోటీలను నిర్వహించారు. పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ నక్కా యోహాను, హెచ్ఎం సునీలరాణి, కొండేటి ఉదయ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

త్రివిధ విద్యార్థుల ప్రతిభ

నూజివీడు టౌన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో నూజివీడు త్రివిధ విద్యార్థులు చెస్, కబడ్డీ తదితర క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. ఎస్ఆర్ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో మొత్తం 18 మంది విద్యార్థులు డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

హెచ్‌ఎంపై విచారణకు ఆదేశాలు

ముదినేపల్లి, సెప్టెంబరు 14 : పెదపాలపర్రు జడ్పీ హైస్కూల్‌లో సస్పెండై ప్రస్తుతం ఇంగిలిపాకలంక హైస్కూల్ హెచ్‌ఎంగా పనిచేస్తున్న జె.శాంత కుమారిపై వచ్చిన అభియోగాలను విచారించేందుకు విద్యాశాఖ అధికారులు ఆదేశాలిచ్చారు. నాడు-నేడు పనులకు సంబంధించిన లెక్కలు, ఇతర మెటీరియల్ లెక్కలతో పాటు పలు అంశాలపై ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ ఏడాది జూన్ 21న హెచ్ఎం శాంతకుమారిని డీఈవో సస్పెండ్ చేశారు. ఈ ఆరోపణల్లో నిజానిజాలు తేల్చకుండా, విచారణ జరపకుండానే తిరిగి ఆమెకు మండవల్లి మండలం ఇంగిలిపాకలంక హైస్కూలు హెచ్‌ఎంగా పోస్టింగ్ ఇవ్వడం విదితమే.

ఆగిరిపల్లి ఎస్సైగా శుభశేఖర్



ఆగిరిపల్లి, సెప్టెంబరు 14: ఆగిరిపల్లి పోలీస్‌స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా శుభశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. పెదపాడు పోలీస్‌స్టేషన్ నుంచి ఆయన బదిలీపై వచ్చారు.

నేడు వేద పాఠశాలలో శాస్త్ర చర్చ

ఆగిరిపల్లి, సెప్టెంబరు 14: ఆగిరిపల్లి శ్రీ లక్ష్మీనరసింహ వేద పాఠశాల 116వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం శాస్త్ర చర్చ జరుగుతుందని పాఠశాల కార్యదర్శి సూర్య శర్మ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రెండు విడతలుగా చిర్రావూరి శ్రీరామశర్మ నిర్వహణలో చర్చ జరుగుతుందని, ముఖ్య అతిథిగా ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొంటారని ఉత్తమ వేద విద్యార్థులకు బహుమతులు ప్రదానం ఉంటుందని వివరించారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

కలిదిండి, సెప్టెంబరు 14 : మండలంలోని పెదలంక నాగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం ఆదివారం నిర్వహిస్తున్నామని శిబిరం నిర్వాహకుడు, వెలమ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఎ. వెంకట చలం (బోసు) తెలిపారు. ఉచిత మందులతో పాటు కళ్లజోళ్లు పంపిణీ చేస్తామన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు కామినేని పర్యటన ఇలా..

ముదినేపల్లి, సెప్టెంబరు 14 : ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదివారం ముదినేపల్లి మండలం వడాలి, అప్పారావుపేట, చినపాలపర్రు, కోమర్రు గ్రామాల్లో పర్యటిస్తారు. ముంపునకు గురైన పొలాలను పరిశీలిస్తారని నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు తెలిపారు.

అయ్యంకి సురేష్‌బాబుకు పురస్కారం



ఆగిరిపల్లి, సెప్టెంబరు 14: మానవ హక్కులకై పోరాడు.. సాధించు ఉద్యమ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్‌బాబు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డును బెంగళూరులో సోమలరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు శివకుమార్ తదితరుల చేతుల మీదుగా స్వీకరించారు. ఈదర గ్రామస్థుడు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అవార్డు సాధించడం గ్రామానికే గర్వకారణమని సర్పంచ్ దొండపాటి అనిత అన్నారు. సురేష్‌బాబుకు అభినందనలు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన టీచర్లు



ముదినేపల్లి, సెప్టెంబరు 14: యూటీఎఫ్ గోల్డెన్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఆటల పోటీల్లో కైకలూరు డివిజన్‌కు చెందిన ఇద్దరు టీచర్లు జిల్లా స్థాయిలో విజేతలై రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శనివారం ఏలూరులో జరిగిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో సింగిల్స్‌లో ముదినేపల్లి జడ్పీ హైస్కూలు ఫిజికల్ డైరెక్టర్ పెద్ది శ్రీనివాసరావు ద్వితీయ స్థానం సాధించగా, డబుల్స్‌లో శ్రీనివాసరావు, చింతపాడు హైస్కూలు టీచర్ డి.రవికుమార్ కలసి ద్వితీయ స్థానాన్ని సాధించారు. దీంతో వీరిద్దరు త్వరలో జరుగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. కోచ్‌లు వి.భాస్కర్, ఎస్.నాగేశ్వర రావు, పోటీల మేనేజర్ ఆంజనేయులు విజేతలను అభినందించారు.


కలిదిండిలో ట్రాక్టర్‌పై వినాయకుడి ఊరేగింపు

ఊరేగిన గణపయ్య..

నూజివీడు టౌన్/నూజివీడు, సెప్టెంబరు 14: గణపతి బప్పా మోరియా నినాదాలతో వినాయక మండపాలు మారుమోగుతున్నాయి. నూజివీడు మండలం బత్తులవారిగూడెంలో స్వామి వారికి శనివారం టీడీపీ నియోజకవర్గ నాయకులు నూతక్కి వేణు, జగ్గవరపు వెంకట రెడ్డి, ముసునూరు రాజ, సత్యనారాయణ, పర్వతనేని సాయి, బత్తుల మాధవరావులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన జరిగింది. మిట్టగూడెం శివారు రామానగరంలో స్వామివారి లడ్డూ ప్రసాదానికి వేలం నిర్వహించగా ఉప సర్పంచ్ గోపే హరిబాబు రూ.70 వేలకు పాడుకున్నారు.

గణనాథుడికి మంత్రి సారథి పూజలు

రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని మంత్రి పార్థసారథి అన్నారు. నూజివీడు మండలం మీర్జాపురం, నూజివీడు పట్టణంలో ఆర్.ఆర్.పేటలో గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లడ్డూ వేలం నిర్వహించి వచ్చిన సొమ్ము విజయవాడ వరద బాధితులకు వెచ్చించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

చాట్రాయి: పర్వతాపురం పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని శనివారం వైభవంగా ఊరేగించి నిమజ్జనం చేశారు. టీడీపీ నాయకులు బొర్రా నాగేశ్వరరావు, ప్రభాకర్, చెన్నారావు, మల్లేశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. చాట్రాయి హాస్టల్ వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద శనివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు.

ముసునూరు: గోగులంపాడు ఆంజనేయస్వామి ఆలయం వద్ద శాంతి గణపతికి శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఇంకా ముసునూరు రావిచెట్టు సెంటర్లో విఘ్నేశ్వరుడు, చెక్కపల్లి రామాలయంలో మహాగణపతి, పెద్దపాటివారిగూడెంలో ఏర్పాటుచేసిన గణనాథుడికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి. ఆదివారం నవరాత్రుల్లో చివరిరోజు కావడంతో భారీ అన్నసమారాధన కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు.

ముదినేపల్లి: సింగరాయపాలెం గ్రోవెల్ ఫీడ్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనోత్సవం వైభవంగా జరిగింది. కంపెనీ ప్రతినిధులతోపాటు కార్మికులు పాల్గొన్నారు. చేవూరుపాలెంలోను నిమజ్జనం కోలాహలంగా జరిగింది.

కలిదిండి: కలిదిండి సెంటర్‌లో ఏర్పాటు చేసిన 12 అడుగుల భారీ గణనాథుడి విగ్రహాన్ని మేళతాళాలతో బాణాసంచా కాల్చుతూ ఊరేగించి నిమజ్జనం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు బోయిన గోవింద్, మేకా భోగేశ్వరరావు, శ్రీనివాసరావు, మాదపాటి వీర్రాజు, చందు నాగరాజు, గోరిపర్తి సుబ్బారావు, భట్రాజు ఏసుబాబు, బోయిన రామకృష్ణ పాల్గొన్నారు.

మండవల్లి: మండవల్లి జడ్పీ హైస్కూల్ సమీపంలో 10 ఏళ్ల లోపు చిన్నారులు ఏర్పాటు చేసిన గణనాథుడి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. శనివారం మండవల్లిలో గణనాథుడిని ఘనంగా ఊరేగించి నిమజ్జనం చేశారు. అలాగే వెలమపేటలోని వినాయకుడిని ఊరేగించి కాల్వలో నిమజ్జనం చేశారు.


పర్వతాపురంలో గణనాథుడి ఊరేగింపు

మృతుడి కుటుంబానికి చేయూత



చాట్రాయి, సెప్టెంబరు 14: గొల్లగూడెంకు చెందిన రాశిమెంటి ఆనంద్ (18) శనివారం అనారోగ్యంతో మృతి చెందగా టీడీపీ, జనసేన నాయకులు కంపసాటి చెన్నారావు, సవిరి దుర్గాప్రసాద్, కంపసాటి శివశంకర్, గోగుల శివ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేలు సహాయం అందజేశారు.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ పరీక్షలు

నూజివీడు టౌన్, సెప్టెంబరు 14: దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించే ప్రవేశిక, విశారద, ప్రవీణ పరీక్షలను శనివారం నూజివీడు ఎస్ఆర్ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. మొత్తం 107 మంది విద్యార్థులకు గాను 105 మంది హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ రామకృష్ణ తెలిపారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించాల్సిన నెంబర్లు
నూజివీడు : 99854 02464
కైకలూరు : 99854 09089

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234